మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శనివారం | 11.04.2026 | సంపుటి : 01 | సంచిక : 95 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 11.04.2026 | Volume : 01 | Issue : 95 | Pages : 12 | Cost : 2/- |



Wanted Reporters

తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )

Ph: 9440032006


## పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

- వారికంటిన బురదను మాకు అంటించే ప్రయత్నం
- సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం,ఏప్రిల్ 10 :** ప్రతిపక్షానికి చెందిన కొంతమంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు అంటించాలని చూస్తున్నారని ఎవరు ఎన్ని కారుకూతలు కూసినా భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వంని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మిగతా2లో...



## రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10 :** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ మిగతా2లో...

## ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

- జూలైలో ప్రారంభోత్సవానికి తేదీలు ఖరారు
- జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన డేట్లు ఫిక్స్ చేసిన ప్రభుత్వం
- ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీకి ఆహ్వానం



**విశాఖపట్నం,ఏప్రిల్ 10 :** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఏపీ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. జూలై మొదటి వారంలో ఈ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు చేరుకున్నాయి. జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఈ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇప్పటికే ఆహ్వానం పంపారు. మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5వ తేదీ లేదా 8వ తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30వ తేదీ కల్లా మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ విమానాల రాకపోకల కోసం అవసరమైన ఇమ్మిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్‌ను త్వరగా మిగతా2లో...



## పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లపై దుష్ప్రచారమా: మండిపడ్డ మంత్రి సీతక్క

**భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్ 10 :** అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీ అంటే అమ్మఒడి అంటూ సీతక్క అభివర్ణించారు. మినీ అంగన్వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా2లో...

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

- మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ
- ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు
- రాజకీయ లబ్దికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే
- తెలంగాణలో డీ లిమిటేషన్‌నూ రేవంత్ నివేదిక సమర్పణ



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10 :** జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో మిగతా2లో...

## పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

- ఇప్పుడేమో ఘనకార్యాలు చేసినట్లు బిల్డప్
- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ జూపల్లి



**హైదరాబాద్,ఏప్రిల్ 10 :** గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని అన్నారు. పలమూరులో పదేళ్లుగా ఒక్క పని చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ.8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని మిగతా2లో...

## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

- ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో..?
- గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా..?
- కేవలం కమిషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు
- రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం
- జిహెచ్‌ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్,ఏప్రిల్ 10 :** కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్‌ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్‌ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్‌ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. మిగతా2లో...

## కేబుల్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు

- వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్న కమిషనర్ 2లో

## రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానులను మిగతా2లో...



## అన్నా.. నన్ను దేవుడే పంపిండు...

### మీతో కలిసి పని చేయమని చెప్పిండు



- ఎర్రవల్లిలో కెసిఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ
- ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకించిన కెసిఆర్

**గజ్వేల్,ఏప్రిల్ 10 :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. 'అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మిగతా2లో...




## డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

- మొత్తం 42 మంది ఆయుధాలతో లొంగుబాటు
- వారికి పునరావాసం కల్పిస్తామన్న శివధర్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 10 :** తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా మిగతా2లో...

# ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్ పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేసింది. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. విశాఖపట్నం నుంచి భోగాపురం వెళ్లే మార్గంలో అత్యంత రద్దీగా ఉండే ఆనందపురం జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఫ్లైఓవర్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దీనికి సంబంధించిన డీపీఆర్ 45 రోజుల్లో సిద్ధం కానుంది. భోగాపురం వరకు మెట్రో సౌకర్యాన్ని కల్పించేందుకు సంస్థ సవరించిన డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. ఇది డబుల్ డెక్కర్ మోడల్‌లో ఉండబోతోంది (కింద రోడ్డు, పైన మెట్రో). విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి భోగాపురం వరకు ఈ కారిడార్ విస్తరించనుంది. రోడ్ నంబర్ 12, 14 పనుల కోసం అటవీ, రక్షణ శాఖల అనుమతులను వేగవంతం చేశారు. తీర ప్రాంతం వెంట విశాఖను భోగాపురంతో కలిపే ప్రత్యేక కోస్టల్ కారిడార్ పనులు కూడా ఊపందుకున్నాయి. భోగాపురం ఎయిరోసిటీ, ఐటీ హబ్స్, లాజిస్టిక్ పార్కుల వల్ల ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి లభించనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రలోని పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. ఫార్మా, మత్స్య పరిశ్రమల ఎగుమతులకు ఈ విమానాశ్రయం కేంద్ర బిందువుగా మారనుంది. భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. కేంద్రప్రభుత్వ సహకారంతో ఏపీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు జూలై మొదటి వారంలో ప్రారంభించాటానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇదో మైలు రాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించటానికి ప్రయత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ అచిఅ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

(మొదటి పేజీ తరువాయి)

మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్‌ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురుష అహంకారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయన్ను ఎప్పుడో మర్చిపోయారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాను... ఎవరో చెప్తే పార్టీ పెట్టే స్థాయిలో లేను' అని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను కేరళం ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తాము వీడియో రిలీజ్ చేశామని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

# పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను ప్రారంభించారు. అలాగే మండలంలో 191 మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త గా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలను అందజేశామన్నారు. ధరణి తో రైతులు ఇబ్బందులు పడ్డారని దాన్ని బంగాళాఖాతంలో వేసి భూ భారతి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

(మొదటి పేజీ తరువాయి)

అప్ గ్రేడ్ చేసిందని.. ఆ టీచర్లకు ఇప్పుడు రూ.2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీలకు గతంలో సెలవులు కూడా ఉండేవి కాదని.. కాంగ్రెస్ సర్కార్‌లో వారికి సెలవులు ఇస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి దక్కుతుందని ప్రశంసించారు. మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. స్మార్ట్ ఫోన్లు పంపిణీ సందర్భంగా తనపై వస్తున్న ఆరోపణలను సీతక్క ఖండించారు. తనపై కొంతమంది పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహించారు. అసత్య ప్రచారాలతో అబద్దాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సెల్ ఫోన్ల కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్ లైన్ టెండర్లు వేసిందని.. ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్ల ద్వారా మాత్రమే రూ.11,600 తక్కువ రేటుతో సెల్ ఫోన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఫోన్లు కొన్నది రూ.11 వేలకే అయితే రూ.14 వేలకు కొన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు సీతక్క. పేదలకు మంచి చేసే తమ లాంటి వాళ్ల మీద చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న వారికి లీగల్ నోటీసులు ఇస్తామని మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా గత ప్రభుత్వ పాలకులకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. నిజాలు ఉంటే నిరూపించాలని, అంతేగాని బట్ట కాల్చి మీద వేస్తామంటే ఉరుకునే పరిస్థితి లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్దాలతోనే పాలన చేశారని, ప్రజలను మోసం చేశారని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని హరీశ్‌రావు చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. రూ.80 వేల కోట్ల అంచనా వ్యయం ఉన్న ప్రాజెక్టులో కేవలం రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు ఎలా పూర్తి చేశారని నిలదీశారు. కనీసం కాలువల నిర్మాణం పూర్తి చేయలేదని, భూసేకరణ చేపట్టలేదని, పరిపాలనా అనుమతులు కూడా లేవని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడిగా పంపులు ఆన్ చేసి ప్రజలను వంచించారు తప్ప, ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరుపై రూ. 7 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రూ. 8,300 కోట్లు వెచ్చించాయని గుర్తు చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ భూసేకరణలో భాగంగా 2.5 శాతం మంది రైతులకు మాత్రమే నష్టం వాటిల్లుతోందనని... కానీ 97.5 శాతం మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు.

# రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

సి.పి రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో నితీష్‌కుమార్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. నితీష్‌కుమార్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి, రాజ్యసభ నేత జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌లు హాజరయ్యారు. అలాగే జెడియు నేత, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజరు కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్, బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అయిన రాజీవ్ ప్రతాప్ రూడీ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్‌డిఎ తదుపరి బీహార్ సిఎం ఎవరనేది త్వరలోనే వెల్లడించనుంది. బహుశా ఏప్రిల్ 14న కొత్త ముఖ్యమంత్రిని ఎన్‌డిఎ ఎన్నుకునే అవకాశం ఉంది.

# అన్నా.. నన్ను దేవుడే పంపిండు...

(మొదటి పేజీ తరువాయి)

జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. తాజా రాజకీయాలు, కాంగ్రెస్ తీరును ఆయన కెసిఆర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.' తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్ల కైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది' అంటూ మనసులోని మాటను వ్యక్తం చేశారు. ఈ సంధ్భంగా జీవన్‌రెడ్డిని కేసీఆర్ సన్మానించారు. జీవన్ రెడ్డి కూడా కెసిఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉండి, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం, కేసీఆర్‌ను 'అన్నా' అని సంబోధిస్తూ భావోద్వేగానికి లోనవ్వడం చూస్తుంటే.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఈ చేరిక ఒక పెద్ద ఊతమివ్వనుంది.

# డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

(మొదటి పేజీ తరువాయి)

లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోతున్నట్లు ప్రకటించారు. అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా గెరిల్లాను వదిలి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బడ్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజుల కిందటే కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా శుక్రవారం లొంగిపోయారు. ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. మొత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో గెరిల్లా బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు, బంగారంతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా డీజీపీ ఎదుట లొంగిపోయారు. వీరిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు కూడా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించారు. లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగాణకు చెందివారు కాగా.. ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. 'లొంగిపోయిన వారికి పునరావాస ప్యాకేజీ కింద రూ.1.93 కోట్లు అందజేస్తున్నాం. సీఎం ఆదేశాల మేరకు ఆరోగ్య కార్డులు అందజేస్తాం. తెలంగాణకు చెందిన వాళ్లు సెంట్రల్ కమిటీలో 11 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరున్నారు. స్టేట్ కమిటీలో తెలంగాణ వాళ్లు 24 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరే ఉన్నారు. వాళ్లు కూడా లొంగిపోవాలని పిలుపునిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కలుసుకున్నారు. తెలంగాణ గవర్నర్‌గా నియమితులు అయ్యాక ఆయన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలసారు. తనను గవర్నర్‌గా నియమించి పనచేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాని మోడీతో కూడా ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోడీ గవర్నర్‌కు అభినందనలు తెలిపారు.

# కేబుల్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు

**• వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్న కమిషనర్**



**హైదరాబాద్,ఏప్రిల్ 10 :** కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులు రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు పొందటానికి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ సి హెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నగర కేంద్రంగా స్టూడియోలు కలిగి, స్థానికంగా, జిల్లాలలో ప్రసారాలు అందించే చానళ్ళు రాష్ట్ర,జిల్లా స్థాయిలో కార్డులు పొందటానికి, జిల్లా స్థాయిలో స్టూడియోలు కలిగిన వారు ఆయా జిల్లాల్లో కార్డులు పొందటానికి నేరుగా ఈ నెల 17 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తులో ఛానల్ పేరు మరియు స్టూడియో అడ్రస్ తో పాటు, ఎమ్ ఐ బి సర్టిఫికెట్, లేబర్ లైసెన్స్, ఎం ఎస్ ఓ లతో చేసుకున్న ఛానల్ ప్లేస్మెంట్ అగ్రిమెంట్ల కాపీలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. అర్హత గల ఛానళ్లకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో అక్రిడేషన్స్ జారీ చేయబడతాయని వివరించారు.

# విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం

● ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 10:**విశ్వబ్రాహ్మణుల హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తామని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు స్పష్టం చేశారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ రోడ్ ప్రెస్ క్లబ్‌లో జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్ చారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో విశ్వబ్రాహ్మణులు చేసిన త్యాగాలు విశేషమని పేర్కొన్న ఆయన, గత పాలకులు తమను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసి మోసం చేశారని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తమకు నమ్మకం ఉన్నప్పటికీ, అధికారంలోకి వచ్చి చాలా కాలం గడిచినా తమ ప్రధాన




డిమాండ్ అయిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు విషయంపై స్పష్టత ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేసి, తగిన నిధులు కేటాయించడంతో పాటు పాలక మండలిని నియమించాలని డిమాండ్ చేశారు.అనంతరం సంఘం బలోపేతంపై మాట్లాడుతూ, 2021 నుంచి రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఎర్రోజు భిక్షపతి ఐదేళ్ల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో, రాష్ట్రంలోని 26 జిల్లాల అధ్యక్షులు మరియు మండల కమిటీల సిఫార్సు మేరకు ఆయనను మళ్లీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కొత్త ఎన్నికలు జరిగే వరకు ప్రస్తుత జిల్లా, మండల కమిటీలు యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు మేరకు అన్ని జిల్లా కలెక్టరేట్ల ముట్టడులు, రాస్తారోకోలు వంటి ఉధృత పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. విశ్వకర్మలం దరూ విభేదాలు పక్కనపెట్టి ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్ చారి, పట్టణ అధ్యక్షుడు నాగుల మల్యాల ప్రసాద్, అలాగే అబ్బోజు కోటయ్య, నూతి రవీంద్ర చారి, ఎర్రోజు వీరస్వామి, అక్కనపల్లి కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు

# గ్రామీణ అభివృద్ధికి కొత్త దిశ.. ప్రజలతో కలిసి ముందుకు !

● దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...





**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం ఏప్రిల్ 10** దౌల్తాబాద్ మండల పరిధిలోని అహ్మద్ నగర్, లింగరాజ్ పల్లి, కోనాయి పల్లి, గోవిందాపూర్, పోసాన్ పల్లి, గువ్వలేగి, ఉప్పరపల్లి మరియు దౌల్తాబాద్ గ్రామాలలో సీసీ రోడ్లు, పాఠశాల ప్రహరీ గోడల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని,ప్రతి గ్రామంలో మౌలిక వసతులను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.సీసీ రోడ్లు,పాఠశాల అభివృద్ధి, మహిళా సంఘ భవనాలు మరియు అంగన్వాడి కేంద్రాల నిర్మాణంతో గ్రామాల్లో సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు.మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ మహిళా సంఘ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, చిన్నారుల అభివృద్ధి కోసం అంగన్వాడి భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు.అభివృద్ధి పనులను నాణ్యతతో,నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజల సహకారంతో గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభం

● మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య చేతుల మీదుగా ప్రారంభం

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 10:**వేసవి తీవ్రత దృష్ట్యా ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు పెద్దపల్లి బస్టాండ్‌లో చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ చలివేంద్రాన్ని పెద్దపల్లి ఐటీఐ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ, ఎండాకాలంలో ప్రయాణికులకు తాగునీరు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజల సేవలో ముందుండే ఐటీఐ వాకర్స్ అసోసియేషన్‌కు ఆయన ప్రశంసలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే విజ్జన్న సహకారంతో ఐటీఐ మైదానంలో వాకింగ్ ట్రాక్, విద్యుత్ దీపాలు, ఓపెన్ జిమ్ వంటి సౌకర్యాలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని



మరికొన్ని ప్రధాన చౌరస్తాల్లో కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఐటీఐ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలుగా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈరోజు చైర్మన్ నూగిల్ల మల్లయ్య చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. చైర్మన్ సూచన మేరకు పట్టణంలోని మరికొన్ని ప్రాంతాల్లో కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.అదేవిధంగా, తమ అసోసియేషన్ అభ్యర్థనకు స్పందించి వాకింగ్ ట్రాక్, విద్యుత్



దీపాలు వంటి సౌకర్యాలు కల్పించేందుకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే విజ్జన్నకు, మున్సిపల్ చైర్మన్ మల్లయ్యకు అసోసియేషన్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 3, 4, 5 వార్డుల కౌన్సిలర్లు మోలుగురి కమల్, కొమ్ము సుధాకర్, గుజ్జుల కుమార్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు గుంటి కుమార్, బోర్డు మెంబర్ అతీఫ్, ఈసీ మెంబర్ వైద దశరథం, సభ్యులు సంపంగి నర్సింములు, వరాల రాజయ్య, గుర్రాల రాజు, చింద్రాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు --- విజయవంతం చేయాలి: జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి ఎం. రవీందర్

**పెద్దపల్లి, జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10:**జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 14న నిర్వహించ నున్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను విజయవంతం చేయడానికి ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ కోరారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, అదే రోజు ఉదయం 10.00 గంటలకు బస్ స్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తాలో జయంతి వేడుకలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ కులసంఘాల నాయకులు మరియు ప్రజలందరూ పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.



# సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న కల్లూరు రాజు సేవలు

● లీలా శిరీష హాస్పిటల్ చికిత్స పొందుతూన్న మహిళ కు రక్త దానం

● 52వ సారి రక్తదానం చేసి మరోసారి సేవా భావాన్ని చాటిన కౌన్సిలర్.

**సిరిసిల్ల /ప్రజావాణి :**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచే సంఘటన చోటుచేసుకుంది. 36వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు మరోసారి తన సేవా మనసును చాటుకుంటూ 52వ సారి రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళకు అండగా నిలిచారు.సిరిసిల్లలోని లీలా శిరీషా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బండారి వసంత అనే మహిళకు అత్యవసరంగా రక్తం అవసరమని సమాచారం




అందగానే స్పందించిన కల్లూరి రాజు వెంటనే ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు. సమయానికి స్పందించి రక్తదానం చేయడంతో బాధితురాలి కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకుని కౌన్సిలర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కల్లూరి రాజు మాట్లాడుతూ, "రక్తదానం మహత్తరమైన సేవ. రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేసినట్టే. ఆపదలో ఉన్నవారికి రక్తం అందించడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు" అని పేర్కొన్నారు. యువత ముందుకు వచ్చి రక్తదానంలో పాల్గొనాలని, 18 సంవత్సరాలు పూర్తి చేసిన ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేయవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేసి అవసరంలో ఉన్నవారికి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, కొక్కుల నర్సయ్య, గోక లక్ష్మిరాజం, కళ్లెపెల్లి రమేష్, బండారి వెంకటేశం తదితరులు పాల్గొని కౌన్సిలర్ సేవా భావాన్ని అభినందించారు.సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న కల్లూరి రాజు సేవలను పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు.

# వేసవి కాలంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన కార్యక్రమం





**ప్రజావాణి ఏప్రిల్:10 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** మైనర్లు వాహనాలు నడపద వద్దని త్రిబుల్ రైడింగ్ హెల్మెట్ ఉపయోగంపై డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ ఆదేశానుసారం బిక్కనూర్ సబ్-ఇన్స్పెక్టర్ .ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని మహిళలకు రక్షణగా షి టీమ్ ఉంది షి టీమ్ నం: 8712686094 రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం హెల్మెట్ ధరించాలని తగు జాగ్రతలు తీసుకువాలని కార్యక్రమం చేయనైనది పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ శేషరావు పిసి ఎస్ .ప్రభాకర్.సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.ఈకార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇంచార్జి సబ్- ఇన్స్పెక్టర్ .నరేష్.పిసి .ప్రవీణ్పిసి .రామాంజనేయులు కామారెడ్డి షి టీమ్రాజ.భూమయ్య వివిధ పాఠశాలల 1రష్ట్ర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రభుత్వ నర్సింగ్ కళాశాల లో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

● జె. శ్రీనివాస్ .డి .టి .ఓ

**ప్రజావాణి ఏప్రిల్:10 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**జిల్లా రవాణా అధికారి (డి టి ఓ ) శ్రీ జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు మరియు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, బాన్సువాడ నందు రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ ఆన్నీ ప్రణుతి అద్వర్యం లో జరగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ లు (ఏ ఎం వి ఐ ) కె. ఉదయ్ కుమార్, కె. మధుకర్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా కె. ఉదయ్ ఏ ఎం వి ఐ .మాట్లాడుతూ.. "నిర్లక్ష్యం కారణంగా, అవగాహన లేమి వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. 18 సం॥ల లోపు వాహనాలు నడుపవద్దని, ట్రిపుల్ రైడింగ్ లాంటివి మానుకోవాలని హెచ్చరించారు. ఇంట్లో కుటుంబ సభ్యులతో చర్చించి రోడ్డు ప్రమాదాలపై అవగాహన




పెంచి రహదారి భద్రత లో భాగస్వాములు కావాలని కోరారు". ఏ ఎన్ వి ఐ. మధుకర్ గారు మాట్లాడుతు గుడ్ సమారిటన్ చట్టం గురించి వివరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. మాదక ద్రవ్యాలు ఎక్కడైనా




వాడినట్లు తెలిసిన వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆన్నీ ప్రణూతి గారు కూడా పిల్లలను అధికారులు చెప్పినటువంటి సూచనలను పాటించి బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అశ్వాపురంలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా వారోత్సవాలకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం



**మన ప్రజావాణిపినపాక నియోజకవర్గంఏప్రిల్ 10 :**అశ్వాపురం:ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఏప్రిల్ 13 నుంచి 18 వరకు నిర్వహించనున్న 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా వారోత్సవాల కోసం శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారోత్సవాల నిర్వహణకు సంబంధించి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పలు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం, గ్రామాల్లో గ్రామ సభలు, ర్యాలీలు చేపట్టి ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో చైతన్యం కల్పించనున్నట్లు వివరించారు. ముఖ్యంగా యువత, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో తహసిల్దార్ సూర్య ప్రకాష్, ఎంపీడీవో ముత్యాలరావు, సిఐ అశోక్ రెడ్డి, ఎంఈఓ వీరస్వామి, మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన, ఎస్సై రాజేష్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రుణమాఫీ నేతన్న భరోసా నేతన్న బీమా చెక్కుల పంపిణీ...

- హజరైన భువనగిరి నకిరేకల్ శాసనసభ్యులు.
- చేనేత రుణమాఫీ కింద 19.24 కోట్లు.
- నేతన్న భరోసా పథకం కింద 3.29 కోట్లు.
- నేతన్న బీమా పథకం కింద 2.40 కోట్ల నిధులు విడుదల.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక లింగ బసవ గార్డెన్ భువనగిరి నందు శుక్రవారం రోజు చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత రుణమాఫీ , నేతన్న భరోసా , నేతన్న బీమా చెక్కులను ప్రభుత్వ విప్ , నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా చేనేత కార్మికులకు అంద జేయడం జరిగింది. చేనేత రుణమాఫీ పథకం కింద 19.24 కోట్ల , చేనేత భరోసా పథకం కింద 3.29 కోట్లు , నేతన్న బీమా పథకం కింద



2.40 కోట్ల నిధులను యాదాద్రి భువనగిరి జిల్లాలోని చేనేత కార్మికులకు విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , పోచంపల్లి మున్సిపల్




చైర్మన్ తడక వెంకటేశం , అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థల భాస్కర రావు , అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ వెంకా రెడ్డి , రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మ , సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ శ్రీనివాసరావు,కార్యాలయ సిబ్బంది చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# పిరంపల్లి గ్రామంలో కబ్జాలో ఉన్న పేదలకు దళితులకు ఇండ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలి

● సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ ప్రభుత్వనికి డిమాండ్

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 10:**వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం పరిధిలోని పిరంపల్లి గ్రామంలో సర్వే నంబర్లు 31లో 2-20ఎకరాలు గత 40ఏండ్లు క్రితం కొనుకొని 2ఎకరాల్లో ఇండ్లు కట్టుకుని జీవిస్తున్నారు.ఇంకా 20 కుంటాల భూమిలో కోటలు పెంట లు వేసుకొని కబ్జాల్లో ఉన్నారు. ఇప్పుడ ఇట్టి భూమిలో ప్రభుత్వం డ్వాక్రా భవనం కట్టేందుకు అధికారులు గుంతలు తవ్వుతున్నారు.మండల అధికారులు వెంటనే పనులు ఆపి,మండల జిల్లా అధికారులు వెంటనే కబ్జా లో ఉన్న వారికి పట్టాలు ఇవ్వాలి. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చెయ్యాలని కోరుతున్నాము. గ్రామంలో 10 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిలో పట్టాలు లేవు అనేకమంది కబ్జాలు పెట్టుకున్నారు.ప్రభుత్వం వెంటనే పేదలకు పంచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం.లేనిచో మండల కార్యాలయం ముందు,కలెక్టర్ ఆఫీస్ ముందు ఆందోళనలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సతీష్ నాయకులు కృష్ణ గౌడ్,చరణ్ శ్రీనివాస్ మధు యాదయ్య సునీల్ కుమార్ నరసింహులు యాదయ్య రాజలింగం నాగమణి శైలజ అశోక్ బిచ్చయ్య అంజయ్య బాలరాజ్ బలరాం నిర్వాసితులు పాల్గొన్నారు.



# ఉప కాలువల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించాలి..

- అసెంబ్లీ లో సాగునీటి గోసపై గళ మెత్తా
- గువ్వలేగి లో రైతులతో కలిసి చర్చించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం ఏప్రిల్ 10:** నీరు వస్తేనే నేల బతుకుతుంది... నేల బతికితేనే రైతు బతుకుతాడు... రైతు బతికితేనే దేశం బలపడుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు..

ఉప కాలువల నిర్మాణం కోసం దౌల్తాబాద్ మండలంలోని గువ్వలేగి లో సిద్దిపేట ఆర్ డీ ఓ సదానందం తో కలిసి రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

ఉప కాలువల నిర్మాణం అనేది కేవలం ఒక అభివృద్ధి పనికాదు... అది రైతు జీవితానికి నూతన శ్వాస, పల్లె ప్రగతికి బలమైన పునాది. ఈ కీలక అంశంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలనే డిమాండ్‌తో అసెంబ్లీ వేదికగా సాగునీటి సమస్యపై ఘాటుగా గళమెత్తడం జరిగిందన్నారు..కాలువల నిర్మాణం, భూసేకరణ, పరిహారం వంటి అంశాలపై లోతైన చర్చ జరిపి రైతుల అభిప్రాయాలను సమగ్రంగా తెలుసుకున్నారు..జలం అనేది కేవలం నీరు కాదు... అది జీవం అది భవిష్యత్తు. ప్రతి చుక్క నీరు రైతు చెమటతో కలిసినప్పుడు నేల బంగారమవుతుంది. ఉప కాలువలు పూర్తయితే ఈ ప్రాంతం పచ్చని పంటలతో కళకళలాడుతుందన్నారు.రైతుల కష్టాలు కేవలం వినిపించుకునే మాటలు కాదని, వాటిని పరిష్కరించే బాధ్యతగా భావిస్తూ --- ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకునేలా పోరాటం కొనసాగిస్తామని దృఢంగా హామీ ఇచ్చారు.గతంలో రూ. 3లక్షల పరిహారం మాత్రమే ఇవ్వడంతో కొంతమంది రైతులు మాత్రమే సమ్మతించడం, మిగతా వారు ఒప్పుకోకపోవడం తో కోర్టు లో డిపాజిట్ చేయడం జరిగిందన్నారు.పరిహారం పెంపు కోసం కృషి చేయడం జరుగుతుందని రైతులు కూడా సహకారం అందించాలని ఆయన కోరారు.దౌల్తాబాద్ మండలం లోని పలు గ్రామాల్లో పర్యటించడం జరిగిందని పలు సమస్యలు తన దృష్టికి రావడం జరిగిందన్నారు.అనంతరం దౌల్తాబాద్ లో మండల పరిషత్ కార్యాలయం లో మండల స్థాయి, గ్రామ అధికారులు, సర్పంచ్ లతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు..

# చిన్నారులకు సమతుల్య ఆహారం అందించాలి



**రాయికల్:ఏప్రిల్ 10(ప్రజావాణి) :**చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు రోగ నిరోధక శక్తికి,మానసిక వికాసానికి సమతుల్యమైన ఆహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ అనుహ్య అన్నారు. శుక్రవారం రాయికల్ మండలం ఇటిక్యాల సెక్టార్ లోని ఇటిక్యాల గ్రామంలో గల మూడవ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల పెరుగుదలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ.....0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల పెరుగుదల వివరాలు తీసుకొని సమతుల్య ఆహారం, ఆహార లోపం దాని ప్రభావాల గురించి వివరించారు.కాగా చిన్నారులకు సమతుల ఆహారం ఇవ్వడం వల్ల మానసిక శారీరక ఎదుగుదలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని,చిన్నతనంలోనే ఆరోగ్యకరమైన సమతుల్య ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్,వార్డు సభ్యురాలు మలానీ, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆయుష్ హోమియోపతి దినోత్సవ వేడుకలు...

- హోమియోపతి వైద్య పితామహుడు శామ్యూల్ హానిమన్ 271వ జయంతి.
- నివాళులర్పించిన డిఎంహెచ్ఓ డా. మనోహర్.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్10:** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో నేడు జిల్లాలో నిర్వహిస్తున్న హెల్త్ వీక్ డే-5 లో కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం రోజు ఆయుష్, హోమియోపతి దినోత్సవం సందర్భంగా హోమియోపతి వైద్యశాస్త్ర పితామహుడు డా. సి.ఎఫ్. శామ్యూల్ హానిమన్ 271వ జయంతిని పురస్కరించుకొనిజిల్లా స్థాయిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎం. మనోహర్ అధ్యక్షతన కలెక్టరేట్ ప్రాంగణం నందు ఉదయం 6:30 నుండి 7:30 వరకు కు యోగ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 70 మంది అధికారులు సిబ్బంది కి రామకృష్ణ ,ఝాన్సీ, సరిత యోగాలను ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డా. మనోహర్ మాట్లాడుతూ యోగా అనేది శారీరక , మానసిక , ఆధ్యాత్మిక ఆరోగ్యానికి మేలు చేసే పురాతన భారతీయ సాధనం. ఇది శరీరాన్ని ,మనస్సును ఏకం చేసి , ఒత్తిడిని తగ్గించి , రక్త ప్రసరణ ను మెరుగు పరుస్తుంది. నిత్య యోగా భ్యాసం వల్ల ఏకాగ్రత , రోగ నిరోధక శక్తి పెరిగి , రక్తపోటు నియంత్రణలో ఉంటు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుంది తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగా సాధనను అలవాటు చేసుకొని ఆరోగ్యంగా జీవించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. పాండు నాయక్ , డా. జె. ఆర్ సంగీత సి ఎం ఓ , డా. కె. బాల భవాని ఎస్ ఎం ఓ , డా. కె. సద్గుణ ఎం ఓ , క్యాంప్ ఇంచార్జ్ డా. వి. విజయ లక్ష్మి ఎం ఓ జిల్లా ఇంచార్జ్ , డా. సిహెచ్. శ్రీనివాస్ ఎంఓ జి హెచ్ డి , డా. పి. కవిత ఎంఓ, జీఏడి,డా. రోజ్‌మేరీ ఎంఓ,జీయుడి,ఆయుష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయుర్వేద, యునాని, హోమియోపతి సేవలను సద్వినియోగం చేసుకోవాలి:

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ఉచిత ఆయుష్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 10:**ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శుక్రవారం జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి ఆవరణలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహించిన ఉచిత ఆయుష్ వైద్య శిబిరాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద ఆయుర్వేద, హోమియోపతి, యునాని మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఆయుష్ ఆసుపత్రిలో ప్రతిరోజూ సుమారు 100 నుంచి 120 మంది బయటి రోగులు వైద్య సేవలు పొందుతున్నారని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంచి సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. అంతకుముందు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయుర్వేద, యునాని, హోమియోపతి మందుల ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి డా. ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్, ఆయుష్ వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు త్వరిగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్





**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) ఏప్రిల్ 10:**జిల్లాలో ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టిన అన్ని అభివృద్ధి పనులు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు గ్రామ పంచాయతీ భవనాలు సీసీ రోడ్లు అంగన్‌వాడీ సెంటర్ భవనాలు పాఠశాలల ప్రహరీ గోడలు ఫుడ్ స్టోరేజ్ గోడౌన్‌లు అమ్మ ఆదర్శ పాఠశాల భవనాలు (ఆర్‌డబి) భవనాలు తదితర నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు అన్ని భవనాల్లో తాగునీటి సౌకర్యం కల్పించడంపై దృష్టి పెట్టాలని హాస్టళ్లు పాఠశాలల్లో టాయిలెట్స్ కిచెన్‌లు త్రాగునీటి సదుపాయాలు ఆర్‌ఓ ప్లాంట్లు సమర్థంగా పనిచేసేలా చూసుకోవాలని చెప్పారు చిన్న మరమ్మత్తులు ఉన్నా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాల ని ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని పనులు నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు స్కూల్ టాయిలెట్స్ ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని పిల్లలకు రక్షణ ఉండేలా ప్రహరీగోడ నిర్మించాలని అంగన్వాడి పాఠశాలల పనులు క్వాలిటీ గా ఉండాలని ప్రభుత్వ భవనాల నిర్మాణం పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామ పంచాయతీ మున్సిపాలిటీలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా తాగు నీరు సమృద్ధిగా అందించాలని బోర్లకు ఏమైనా మరమ్మతులు ఉంటే బాగు చేయించుకోవాలని నీటి సరఫరా లో లీకేజీ లేకుండా రిపేర్ చేయించాలిని నీటి సరఫరాలో ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రణాళిక లు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సమయానికి పూర్తైతేనే ప్రజలకు పూర్తి స్థాయి ప్రయోజనం అందుతుందని అందుకు అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సి ఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి పంచాయతీ రాజ్ యస్ ఈ రామచంద్రారెడ్డి ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు హాజరయ్యారు

# ఇల్లంతకుంట బ్రహ్మోత్సవాల రాములవారి హుండీ లెక్కింపు

- మార్చి 17 నుంచి ఏప్రిల్ 10 తేదీ వరకు 24 రోజుల హుండీ ఆదాయం 20,39,551 రూపాయలు వచ్చినవి







**జమ్మికుంట ఏప్రిల్ 10( ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం గ్రామం లో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఇల్లంద కుంట గ్రామం మండలం కరీంనగర్ జిల్లా 2026 బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు కార్యక్రమం ఈరోజు జరిగింది.మార్చి 17 నుంచి ఏప్రిల్ 10 తేదీ వరకు 24 రోజుల హుండీ ఆదాయం 20,39,551 రూపాయలు వచ్చినవిమిశ్రమ బంగారం 6 గ్రాములు మిశ్రమ వెండి 225 గ్రాములు వచ్చినవిఈ హుండీ లెక్కింపు కార్యక్రమం కరీంనగర్ డివిజన్ పరిశీలకులు పి.సత్యనారాయణ పర్యవేక్షణలోజరిగినది. ఈ కార్యక్రమంలో అర్చకులు శేషం వంశీధ రాచార్యులు మడికొండ నవీన్ కుమార్ శర్మ ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల సుధాకర్ సిబ్బంది మోహన్.మల్లారెడ్డి సురేందర్ రావు రమేష్.రాజుప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద యునాని హోమియోపతి పై ప్రజల్లో అవగాహన కల్పించాలి-జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్






**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) ఏప్రిల్ 10:**ప్రజలు సహజ వైద్య విధానాల వైపు మళ్లేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను సూచించారుప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం అయన ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రి లో నిర్వహించిన హోమియోపతి డే సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద యునాని హోమియోపతి విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు హోమియోపతి పితామహుడు డాక్టర్ సామ్యూల్ హానీమన్ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు ఘటించారు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు హోమియోపతి నర్సింగ్ విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బయట తినుబండారాలను తగ్గించి శుభ్రమైన మరియు పోషకాహారం తాజా పండ్లు తీసుకోవాలని సూచించారు నర్సింగ్ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఇతరులకు సేవ చేయగలుగుతారని వైద్య వృత్తిలో ఉన్నవారు ఆరోగ్యంగా ఉండటం అత్యంత అవసరమని తెలిపారు అలాగే గతంలో క్యాన్సర్ ప్లేగు వంటి వ్యాధులకు సరైన చికిత్సలు లేక ప్రజలు ప్రాణాలు కోల్పోయేవారని ప్రస్తుతం వైద్య రంగంలో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు అయితే సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేద యునాని హోమియోపతి వైద్య విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు విద్యార్థులు నిత్యం వ్యాయామం యోగా జిమ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య శిబిరం ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి పుట్ల శ్రీనివాస్ డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి యునాని వైద్య అధికారి డాక్టర్ ముబీన్ పర్వీన్ ప్రోగ్రాం ఇన్చార్జ్ సుహాసిని డిప్యూటీ సూపరింటెండెంట్ గణేష్ తదితరులు హాజరయ్యారు

# భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కీ భారతరత్న అవార్డు రావడం పట్ల

- ఇల్లందకుంటశ్రీసీతరామచంద్రస్వామీ కీ ప్రత్యేక పూజలు చేసిన
- సామాజిక కార్యకర్త హుజురాబాద్ కంటస్టెడ్ ఎమ్మెల్యే పిడిశెట్టి రాజు





**జమ్మికుంట ఏప్రిల్ 10 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లాహుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇల్లందకుంట మండలం భారత మాజీ ప్రధాని, భారతరత్న పీ.వీ నరసింహారావు కీ భారతరత్న ఇవ్వాలనీ సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, హుజురాబాద్ కంటస్టెడ్ ఎమ్మెల్యే పిడిశెట్టి రాజు 2019లో వంగర నుంచి ఢిల్లీ వరకు సైకిల్ యాత్ర చేపట్టిన ప్రయాణంలో ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామీ వారి ఆలయం లో ముడుపులు కట్టారు. దీని ఫలితంగా 2024ఏప్రిల్ 10న, ప్రస్తుత భారత ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో పివికి భారత రత్న అవార్డు వచ్చింది. ఈసందర్భంగా పిడిశెట్టి రాజు ఇల్లందుకుంట శ్రీ సీతారామచంద్రస్వామి వారిని శుక్రవారం దర్శించుకుని ప్రధాన అర్చకులు ఆశయ్య చే ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదం స్వీకరించారు. స్వామి అనుగ్రహం వల్ల తొలి తెలుగు ప్రధాని పివికి భారత రత్న అవార్డు వచ్చిందనీ రాజు పేర్కొన్నారు.

# ముదిరాజ్ నేతల ముందస్తు అరెస్ట్

- హలో ముదిరాజ్- చలో గాంధీభవన్ కార్యక్రమంలో భాగంగా



**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 10:** హలో ముదిరాజ్ – చలో గాంధీ భవన్ కార్యక్రమంలో భాగంగా గాంధీ భవన్ ముట్టడికి తరలి వెళ్లకుండా శుక్రవారం పట్టణానికి చెందిన పలువురు తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులను పట్టణ పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ కోకో పేటలో గల భూమిపై ఉన్న ట్రస్ట్ ను రద్దు చేసి దానిని ముదిరాజ్ జాతికి అంకితం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మత్స్యశాఖ నిధుల దుర్వినియోగం పై సమగ్ర విచారణ నిర్వహించాలన్నారు. ముదిరాజ్ ల సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టులతో బెదిరింపులకు పాల్పడటం సరైనది కాదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ముదిరాజ్ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో పట్టణ ముదిరాజ్ సంఘం పెద్దలు నెల్లి రాజలింగు , కట్ల శ్రీనివాస్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గరిగే సుమన్ ముదిరాజ్ లు ఉన్నారు.

# త్యాగాలు మావి బోగాలు మీకా కళ్ళెం సురేందర్ రెడ్డి



**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) చండూరు ఏప్రిల్ 10:**త్యాగాలు లేకుండా మీకు భోగాలు ఎక్కడి విని అని మలిదశ తెలంగాణ ఉద్యమకారులు కళ్ళెం సురేందర్ రెడ్డి ప్రశ్నించారు శుక్రవారం చండూరులో అతను మీడియాతో మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం త్యాగాల పునాదుల మీద అధికారంలోకి వచ్చి త్యాగాలు చేసిన ఉద్యమకారులను మరిచి నందున ఆ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపిన సంగతి గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు ఇప్పుడు ఉన్న ప్రభుత్వం రెండున్నర ఏండ్లు పూర్తి చేసుకున్న ఇప్పటివరకు ఉద్యమకారుల ఊసే లేదని ఆయన విమర్శించారు తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ ద్రోహులుగా వ్యవహరించిన వారు నేడు అధికారంలో భోగాలను అనుభవిస్తున్నారని ఎద్దేవ చేశారు ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు

# పోషణ వేడుకలలో భాగంగా జంక్ ఫుడ్‌పై అవగాహన కార్యక్రమం



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 10** పోషణ అభియాన్ కార్యక్రమాల భాగంగా ఏప్రిల్ 9 నుండి 23 వరకు నిర్వహిస్తున్న పోషణ వేడుకలలో భాగంగా పుదిపట్ల గ్రామ పంచాయతీ మిట్టూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం జంక్ ఫుడ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై మహిళలకు వివరించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు మరియు ఆరు సంవత్సరాల లోపు పిల్లల తల్లులకు పోషకాహార ప్రాధాన్యతను తెలియజేశారు. ఇంట్లోనే ఆరోగ్యవంతమైన ఆహారం తయారు చేసుకునే విధానాలను చూపిస్తూ రాగి పిండి వంటలు, పిండివంటలు మరియు ఇతర తినుబండారాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ అవగాహన సదస్సులో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సులోచన, రాధ ఆరోగ్య సమస్యలు మరియు వాటి నివారణ చర్యలపై వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, హెల్పర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. పోషకాహారం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అధికారులు సూచించారు.

# మన ఊరి బడిని కాపాడుకుందాం: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రచారం



**మన ప్రజావాణి చౌడేపల్లి ఏప్రిల్ 10** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం పెద్దకొండమర్రి పంచాయతీ నాగిరెడ్డి పల్లి గ్రామంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా “మన ఊరి బడిని మనం కాపాడుకుందాం” అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంఘ నాయకులు ఇంటింటా తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకుని, ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పనితనం గురించి వివరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం అన్నమయ్య జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి ఈ. సహదేవయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజనల్ కార్యదర్శి జగన్నాథరాజు, చౌడేపల్లి మండల శాఖ అధ్యక్షులు సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కోటూరు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బళ్లాపురం మురళి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు బాబు రమేష్, దుర్గం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో టి టెన్ మండల స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి





**చెన్నారావుపేట ఏప్రిల్ 10 (ప్రజావాణి):** చెన్నారావుపేట మండల స్థాయి టి టెన్ క్రీడోత్సవాలు క్రీస్తు శేషులు బర్ల దేవాదాస్ జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు బర్ల శ్రీకాంత్ ఆర్థిక సౌజన్యంతో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన క్రీడోత్సవాలను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. జోజిపేట కు సిద్ధార్థ హై స్కూల్ వారికి జరుగుతున్న జట్లకు ట్రాస్ వెయ్యగా జోజిపేట వారు ట్రాసు గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా ఎమ్మెల్యే దొంతి సిద్ధార్థ హై స్కూల్ వారు వేసిన బౌలింగ్ కి బ్యాటింగ్ చేశారు. అనంతరం దొంతి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఆరోగ్యానికి దోహద పడతాయని అంతేకాకుండా ఈ పోటీ ప్రపంచంలో పోటీపడుతూ బ్రతకడం ఎలా అనేది క్రీడలతో యువత నేర్చుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆబిద్ అలీ, గ్రామ సర్పంచ్ కంది శ్వేతా కృష్ణ చైతన్య రెడ్డి, ఆర్ ఐ రషీద్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, గ్రామంలోని యువత పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల విశ్వాసాన్ని గెలుచుకుంటున్న తిరుమల ట్రావెల్స్

- నాణ్యత, భద్రత,సౌకర్యం నమ్మకం తిరుమల ట్రావెల్స్.
- సమయపాలనలో ప్రత్యేక గుర్తింపు.




**సిరిసిల్ల /ప్రజావాణి** ప్రయాణం అంటే భద్రత ప్రయాణ సేవల రంగంలో విశ్వసనీయ సంస్థగా ఎదుగుతున్న తిరుమల ట్రావెల్స్ ప్రయాణికుల మన్ననలు పొందుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కల్యాణ మండపం కాంప్లెక్స్ దగ్గర తిరుమల టూర్ &ట్రావెల్స్‌ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ సందర్భంగా యాజమాన్యం తిరుపతిరావు,సాయికృష్ణ రావు మాట్లాడుతూ.. ట్రావెల్స్ లో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన వాహనాలు, అనుభవజ్ఞులైన డ్రైవర్లు, మర్యాద పూర్వక సేవలతో సంస్థ ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. కుటుంబ ప్రయాణాల నుంచి ప్రత్యేక టూర్ల వరకు అందుబాటులో సేవలు కుటుంబ ప్రయాణాలు, శుభకార్యాలు, పర్యాటక యాత్రలు, ప్రత్యేక కార్యక్రమాలకు అనుగుణంగా వాహన సదుపాయాలు కల్పిస్తూ వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకుంటోంది. ప్రయాణం అంటే భద్రత, సౌకర్యం, నమ్మకం -- తిరుమల ట్రావెల్స్ లక్ష్యం ప్రయాణికుల సౌకర్యం, భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ప్రయాణాన్ని సుఖప్రదంగా మార్చడంలో సంస్థ ముందంజలో నిలుస్తోందని పలువురు అభినందిస్తున్నారు.

# ఉద్దాన పనస కాయలు భారీగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు

- పండించే రైతులకు మధ్యదళారులు ధగా చేస్తున్నారు.
- పనస ఎగుమతులకు అనుమతులు లేకుండా బిజినెస్ సాగుతుంది.
- రైతుసంఘలు ఆగ్రహము





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ఉద్యాన వనం లాంటి ఉద్దానము లో పండించే పనస పంటకు ఇతర రాష్ట్రాలకు భారీగా ఎగుమతులు జరుగుతున్నాయి. ప్రధానంగా పలాస, వజ్రపు కొత్తూరు మందస మండలాల్లో అధికంగా పనస కాయలు పంట ను అంతర పండగా సాగు చేస్తున్నారు .ఏడాదిలో ఫిబ్రవరి నెల నుంచి మే నెల వరకు పనస కాయలు భారీగా పండుతాయి. అయితే రైతులు పండించే పనస కాయలు కొనుగోలు చేస్తున్న దళారీలు చెప్పిన రేటుకే అమ్మకాలు చేయాల్సివుంది. చేసేది లేక మధ్యవర్తులు బారీగా రైతులు వద్ద మోసము చేస్తున్నారని పలువురు ఆరోపణలున్నాయి వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ కఠ్ర కష్టాలతో కేజీలు లెక్కన పనస కాయలు రైతులు వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను ధగా చేస్తున్నారనీ ఇక్కడ చర్చ జరుగుతుంది.
బెంగాల్, అస్సాం, బీహార్ రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్న పనస కాయలు
ఎగుమతులకు ఎలాంటి అనుమతులు లేకుండా కోట్లలో బిజినెస్ సాగుతుంది.
పలాస ఉద్దానం లో పండించిన పనస పంట భారీగా పండుతాయి. అలాంటి పనస కాయలు భారీగా ఇక్కడ నుంచీ ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు జరుగుతున్నాయి. రోజు వారీగా కాశీబుగ్గ పెట్రోలు బంక్ నుంచి రోజు పనస కాయలు భారీగా లారీలు తో ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు జరుగుతున్నాయి. మధ్య దళారులకు ఆదాయాన్ని ఇస్తున్న పలాస పనస కాయలు వల్ల పండించే రైతులకు మద్యదళారులు ధగా చేస్తున్నారనీ ఇక్కడ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

# యాదగిరి చిత్రపటానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10:**యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ పద్మశాలి మహాజన సంఘ అధ్యక్షుడు బడుగు యాదగిరి ఇటీవల మరణించడం పట్ల ప్రభుత్వ విప్ , ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ బడుగు యాదగిరి నివాసానికి శుక్రవారం రోజున వెళ్లి వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆయిలయ్య మాట్లాడుతూ బడుగు యాదగిరి సమాజ సేవలో అంకితభావంతో పనిచేసి పద్మశాలి మహాజన సంఘ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన మరణం సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి సేవలు ఎల్లప్పుడూ స్మరణీయమని అన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఈ క్లిష్ట సమయంలో తాను వ్యక్తిగతంగా , పార్టీ తరఫున అండగా ఉంటానని బడుగు యాదగిరి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు భరోసా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , నాయకులు , పద్మశాలి మహాజన సంఘ సభ్యులు , కార్యకర్తలు , అభిమానులు , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చౌడేపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న గువ్వల రమేష్ రెడ్డి





**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 10:**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) పాల్గొన్నారు. ముందుగా ఆయన బోయకొండ గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని, అనంతరం గంగమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలను సందర్శించారు. ఈ సందర్భంగా గోశాలలో గోవుల సంరక్షణపై సిబ్బందితో మాట్లాడిన ఆయన, వేసవి తీవ్రత దృష్ట్యా గోవులకు తగినంత నీరు, మేత అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తరువాత చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ ఆర్ఆర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంటును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, స్థానిక నాయకులు గువ్వల రమేష్ రెడ్డికి ఘన స్వాగతం పలికి గజమాలలతో సత్కరించారు. అనంతరం మేకలవారి పల్లి గ్రామంలో నూతన పాఠశాల భవనానికి భూమిపూజ నిర్వహించారు. గ్రామస్తులు మాట్లాడుతూ, గతంలో త్రాగునీటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, రమేష్ రెడ్డి చొరవతో ఆ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోయకొండ సుబ్బు, సుజెన్ రాజు, హమీద్ ఖాన్, కుమార్ రెడ్డి, సోము,మణికంఠ,రాధాకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం

- గోశాల నిర్వహణకు రూ.30వేలు విరాళం





**మన ప్రజావాణి చౌడేపల్లి ఏప్రిల్ 10**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని ప్రసిద్ధ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో రాహుకాల అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో ఏకాంబరం సమక్షంలో జరిగిన ఈ అభిషేకంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి శుక్రవారం ఆనవాయితీగా ఈ రాహుకాల అభిషేకాన్ని నిర్వహిస్తున్నామని, భక్తులు విశేషంగా హాజరవుతున్నారని ఈవో తెలిపారు. అభిషేకం అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ప్రసాద వంటకాలను వడ్డించి, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది సేవలందించారు. అన్నదానం కార్యక్రమానికి భక్తులు విశేష స్పందన చూపారు. ఇదిలా ఉండగా, ఆలయం ఆధ్వర్యంలో కొనసాగుతున్న గోశాల నిర్వహణకు చౌడేపల్లి పట్టణం మోటారు వీధికి చెందిన దాత శ్రీనివాసులు రూ.30,000 నగదును విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ ఈవో, ఉప కమిషనర్ ఏకాంబరంకు ఆయన స్వయంగా అందించారు. గోశాలలో ఉన్న గోవుల సంరక్షణ, ఆహారం మరియు ఇతర అవసరాల కోసం ఈ విరాళం ఉపయోగపడుతుందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతను సాదరంగా ఆహ్వానించి, అమ్మవారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం పవిత్ర తీర్థప్రసాదాలను అందజేసి సన్మానించారు. ఆలయ అభివృద్ధి మరియు గోశాల నిర్వహణకు భక్తులు ముందుకు రావడం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, స్థానిక భక్తులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ...

- అందజేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.
- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జిల్లా గ్రంధాలయ చైర్మన్.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10:**సమాజంలో చిన్నారుల అభివృద్ధికి అంగన్‌వాడీ టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గ అన్ని మండలాల అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ లను అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ ఫోన్ల ద్వారా సేవలను మరింత సమర్థ వంతంగా అందించవచ్చని తెలిపారు. డిజిటల్ విధానాల ద్వారా పిల్లల ఆరోగ్యం , పోషణ , విద్యకు సంబంధించిన సమాచారాన్ని సులభంగా నమోదు చేసి పర్యవేక్షించవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పని తీరును మెరుగుపర్చడంలో స్మార్ట్‌ఫోన్లు ఎంతో ఉప యోగపడతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తీ , మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత , ఎన్.పద్మ , అలివేలు , టి.పద్మ , సంగీత , రాధిక , సరోజ , అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం ఎక్కడ విక్రయించినా,మిల్లుల వద్ద ధాన్యం అమ్మిన రైతులకు కూడా 500 రూపాయల బోనస్ ఇవ్వాలి

- సాకులు చూపి ఇవ్వకుండా తప్పిచుకుంటే రైతులను ప్రభుత్వం మోసం చేయడమే
- పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 10:**అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావటానికి రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతులు దాన్యం ఎక్కడ అమ్ముకున్నా క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి తాను ఇచ్చిన మాటను నిలబెట్టు కోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆయన ఈ రోజు గరిడేపల్లి మండల కేంద్రం లో మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో రైతు కుటుంబాల ఓట్ల కోసం ఏదైతే హామీ ఇచ్చి, వారి చేత ఓట్లు వేయించుకొని అధికారం లోకి వచ్చారో, అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని నిలబెట్టుకొని రైతులకు క్వింటాకు 500 రూపాయలు ఇవ్వవలసినది పోయి,ఏవోవో కుంటి సాకులు చెప్పి పైసలు ఇవ్వకుండా తప్పించుకొని, రైతులను మోసం చేయాలని చూడటం తగదని ఆయన అన్నారు. గత సంవత్సరం ,మరియు ఈ వేసంగి మొదట్లో గత పది రోజుల క్రితం క్వింటా 2800 రూపాయలు అమ్మిన దాన్యం నేడు కనీసం మద్దత్తు ధర కూడా రావటం లేదని, వడ్లు అమ్ముకోవటానికి పోయిన రైతులను మిల్లర్లు బిచ్చగాళ్ళ కంటే హీనంగా చూస్తూ, గేట్ వద్దనే ఆపి తమకు నచ్చిన ధరకు ఇస్తేనే లోపలకు అనుమతి ఇస్తున్నారని, అధికారులు మేము కూడా వున్నామని వారికి సమయం వచ్చినప్పుడు మిల్లుల వద్దకు వచ్చి హడావుడి చేయటం తప్ప, రైతులకు కనీసం మద్దత్తు ధర కూడా ఇప్పించిన దఖాలాలు లేవని ఆయన అన్నారు. ఈ వేసంగి కారు మొదట్లో క్వింటా 2800 రూపాయలకు కొనుగోలు చేస్తే, రోజు,రోజుకు తగ్గుతూ,2200 నుండి 2300 రూపాయలు కొంటున్నారని,కనీస మద్దత్తు ధర కూడా లేకుండా మిల్లర్లు కొంటుంటే,వడ్ల నుండి వచ్చే బియ్యం రేట్లు మాత్రం ఏ మాత్రం తగ్గక పోగా రోజు, రోజు కు పెరుగుతున్నాయని, ఇదెలా జరుగు తుందని,ఇదంతా ప్రభుత్వ పెద్దలకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు.వ్యాపారస్తులు,మిల్లర్లు,మధ్య దళారీలు కలిసి రైతుల ను ఈ విదంగా దోపిడీ చేస్తుంటే, ప్రభుత్వం వారిపై ఏ మాత్రం చర్యలు తీసుకోవటం లేదని, చర్యలు తీసుకోక పోగా తాను ఇస్తానన్న 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వకుండా రైతులను అన్యాయం చేయటం ప్రభుత్వానికి తగదని, సాకులు చెప్పకుండా రైతులు పండించిన దాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# టీఎన్జీఓ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహణ

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 10:**పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు శ్రీ బొంకూరి శంకర్ నాయకత్వంలో 2026 సంవత్సరానికి గాను టీఎన్జీఓ సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం వివిధ శాఖల్లో ఉత్సాహంగా నిర్వహించబడింది. పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ విభాగం, మిషన్ భగీరథ గ్రిడ్ విభాగం, మిషన్ భగీరథ ఇంట్రా విభాగం, వెటరినరీ శాఖ, జిల్లా విద్యాధికారి కార్యాలయం, సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఇరిగేషన్ డివిజన్) కార్యాలయాలలో ఈ కార్యక్రమం జరిగింది. ఆయా శాఖలకు చెందిన నాన్-గెజిటెడ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా విభాగాల వారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. 80 సంవత్సరాల చరిత్ర కలిగిన టీఎన్జీఓ సంఘంలో భాగస్వామ్యం కావడం ద్వారా ఉద్యోగుల హక్కులను పరిరక్షించుకోవచ్చని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రతి నాన్-గెజిటెడ్ ఉద్యోగి రూ.200 చెల్లించి టీఎన్జీఓ సభ్యత్వాన్ని స్వీకరించాలని, తద్వారా ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నించే



గొంతుకగా మారాలని పిలుపునిచ్చారు. టీఎన్జీఓ నాయకత్వం ఎల్లప్పుడూ ప్రాథమిక సభ్యునికే ప్రాధాన్యతనిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు.అలాగే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తదుపరి జరిగే జిల్లా టీఎన్జీఓ ఎన్నికల్లో ఉద్యోగుల పక్షాన నిలిచే నాయకులను ఎన్నుకోవడంలో చురుకుగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమానికి సహకరించిన గెజిటెడ్ అధికారులైన జిల్లా విద్యాధికారి, జిల్లా వెటరినరీ అధికారి, మిషన్ భగీరథ డీఈఓ, ఇరిగేషన్ అధికారులకు టీఎన్జీఓల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నాన్-గెజిటెడ్ ఉద్యోగులు బొంకూరి శంకర్ చేతుల మీదుగా సభ్యత్వ రసీదులు స్వీకరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా సంఘ బాధ్యులు కొమురయ్య, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, ప్రేమ్ సాగర్, పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పురుషోత్తం రెడ్డి, వెంకటేశం, హరీష్, సంగీత, మోహన్, వెంకట హన్మంతు, శంకర్, మిషన్ భగీరథ విభాగానికి చెందిన అనిత, రాకేష్, రమేష్, శంకర్, వెటరినరీ శాఖకు చెందిన సౌమ్య, సాధిక్, జహీర్, మంగ, జిల్లా విద్యాధికారి కార్యాలయానికి చెందిన సురేందర్, శ్రీధర్, అమృత, స్నేహ, ఇరిగేషన్ డివిజన్కు చెందిన కొమురయ్య, ఉమ, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యోగా శిబిరం, ఆయుష్ వైద్య శిబిరం విజయవంతం

**ఘట్కేసర్ ఏప్రిల్ 10 (ప్రజావాణి):**తెలంగాణ ప్రభుత్వం, ఆయుష్ శాఖ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన యోగా శిబిరం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఉమా గౌరి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సత్యవతి, వ్యాధి నివారణ కార్యక్రమ అధికారి డాక్టర్ చంద్రకళ ప్రారంభించారు.ఈ యోగా శిబిరంలో మొత్తం 204 మంది పాల్గొని ఆరోగ్యంపై అవగాహన పొందారు. అనంతరం నిర్వహించిన ఆయుష్ వైద్య శిబిరం కూడా విజయవంతంగా జరిగింది. స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు సక్రియంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించారు.ఈ కార్యక్రమంలో గట్టికేసర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ జంగయ్య, జిల్లా బాధ్యులు, డాక్టర్ ఎ.శ్రీవల్లి, జిల్లా ప్రణాళికాధికారి పాల్గొన్నారు.యోగా ఉపాధ్యాయులు శ్రీధర్ మరియు వారి బృందం,మెడ్చల్ జిల్లా నుంచి ఆయుర్వేద విభాగానికి చెందిన డా. శ్రీదేవి, డా. శైలజ, హోమియోపథీ విభాగానికి చెందిన డా. రాజ్‌మోహన్, డా. శ్రీలేఖ, యునానీ విభాగానికి చెందిన డా. అల్ సనా వైద్యాధికారులు, అలాగే ఫార్మసిస్టులు మరియు హెల్పర్లు, ఆశా కార్యకర్తలు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడంలో







కీలక పాత్ర పోషించింది.

# కెనరా బ్యాంకులో వనిత వికలాంగుల సంఘాల సంతకాల ఫోర్జరీ...

- ఒక్కో గ్రూప్ కు 20 లక్షల వరకు అక్రమ రుణాలు..?
- సభ్యులకు తెలవకుండా డబ్బులు మళ్లింపు.
- సీఓ సువర్ణ పాత్ర పై తీవ్ర ఆరోపణలు ఔ.
- బాధితులకు న్యాయం చేయాలంటూ మహిళా సంఘాల ఆగ్రహం.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో మహిళా సంఘాలకు సంబంధించిన భారీ ఆర్థిక మోసం వెలుగులోకి వచ్చింది. మహిళా సంఘ సభ్యుల నమ్మకాన్ని ద్రోహం చేస్తూ , సువర్ణ (సీ.ఓ) ఫీల్డ్ ఆఫీసర్ అనే వ్యక్తి ఫోర్జరీకి పాల్పడి , కెనరా బ్యాంక్‌లో 20 లక్షల రుణాలు తీసుకున్నట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. బాధితుల ప్రకారం , మహిళా సంఘ సభ్యుల సంతకాలను నకిలీగా తయారు చేసి , వారి అనుమతి లేకుండానే ఈ లోన్ పొందినట్లు తెలుస్తోంది. ఈ ఘటన 2022లో జరిగినట్లు సమాచారం. అయితే ఇటీవల బ్యాంక్ నుండి నోటీసులు రావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. తమకు తెలియ కుండా తమ పేర్లపై రుణాలు తీసుకోవడం పట్ల మహిళా సంఘ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మోసం వల్ల వారు ఆర్థికంగా , మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.బాధితులు వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపి , నిందితురాలు సువర్ణ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా , ఈ లోన్ ప్రక్రియలో బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం లేదా..! సహకారం ఉందా..! అనే అంశంపై కూడా దర్యాప్తు జరపాలని కోరుతున్నారు.ఈ ఘటన భువనగిరి ప్రాంతంలో తీవ్ర కలకలం రేపుతుంది.




# పోతారం గ్రామంలోని ప్రభుత్వ భూమిలో సర్వే.



**పోతారం. మన ప్రజావాణి.** ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో ఈరోజు 59 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో గవర్నమెంట్ అధికారులు సర్వే కార్యక్రమం చేయడం జరిగింది ఇంతకుముందు గౌరవ పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ గారికి మరియు గౌరవ ముత్తారం మండలం ఎమ్మార్వో గారికి ఈ భూమిపై మరియు ఈ భూమిలో అక్రమ పట్టాలు జరిగినాయి అని అప్లికేషన్ ఇవ్వడం జరిగింది మేము సాగు చేసుకుని జీవిస్తున్న మాకు అట్టి భూమిలో పట్టాలు ఇవ్వాలని అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అందువలన ఈరోజు 59 సర్వే నెంబర్లు సర్వే చేసిన ఆర్ఐ గారికి గ్రామ పోతారం పెద్దలకు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామని మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను అన్నారు

# అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి డి సి వాణి నీ ఆహ్వానించిన ఎదులబాద్ అంబేద్కర్ యువజన సంఘం



**ఘట్కేసర్ ఏప్రిల్ 10 (ప్రజావాణి):**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని ఏదులాబాద్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గుమ్మడి శివకుమార్ ఏప్రిల్ 14న జరిగే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆహ్వానిస్తూ ఘట్కేసర్ డిప్యూటీ కమిషనర్ వాణికి ఆహ్వాన పత్రం అందజేసిన ఎదులాబాద్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సెక్రటరీ గనమల్ల మల్లేష్, జాయింట్ సెక్రెటరీ బద్ధం శంకర్, సలహాదారుడు ధార నాగరాజు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ లక్ష్మీ నారాయణకు సత్కారం



**మన ప్రజావాణి ప్రతినిధి:-** ఆత్మకూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ లక్ష్మీ నారాయణ ని పల్లెర్ల గ్రామానికి చెందిన చేనేత సహకార సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ ,చేనేత సహకార సంఘం డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్ , గుర్రం మల్లేషం,చేనేత నాయకులు పొడుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ



**ఏప్రిల్ 10/ ప్రజావాణి చింతలపాలెం :** చింతలపాలెం మండలం తమ్మవరం సెక్టర్ లోని అంగన్వాడి టీచర్లకు శుక్రవారం రోజున కోదాడలోని ప్రాజెక్ట్ ఆఫీసులో స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వం అంగన్వాడి సేవలను మరింత మెరుగుపరచేందుకు తీసుకువచ్చిన సాంసంగ్ గెలాక్సీ ఏ జిరో సిక్స్ మొబైల్స్ ను టీచర్స్ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తమవరం సెక్టర్ సూపర్వైజర్ వీణ, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ ఫరీద్, అంగన్వాడి టీచర్లు మీరాభి,నాగమ్మ ,మంగమ్మ ,పాల్గొనడం జరిగింది.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా అవగాహన ర్యాలీ



**ఘట్కేసర్ ఏప్రిల్ 10 (ప్రజావాణి)ద:**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యచరణలో భాగంగా, ఘట్కేసర్ పరిధిలోని పోచారం వార్డులోనీ చౌదరిగూడలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వాణి మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే కాలానుగుణ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిశుభ్రతను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఈ చంద్రశేఖర్, ఏఎంసి శశికుమార్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మాందారిపేట సిసి టీవీ కెమెరా కోసం పోలీస్ శాఖకు పదివేల రూపాయలు విరాళం



**ప్రజావాణి శాయంపేట:** మండలంలోని మందారిపేట గ్రామ ప్రజలు, గ్రామ భద్రతను దృష్టిలో ఉంచుకొని సిసి టీవీ కెమెరాల ఏర్పాటు కోసం రూ.10,000/- విరాళంగా అందించారు. ఆ మొత్తాన్ని పోలీస్ శాఖ ద్వారా సంబంధిత సీసీటీవీ టెక్నీషియన్‌కు అందజేయడం జరిగింది. మందారిపేట గ్రామ ప్రజలు చూపిన ఈ చొరవ ఎంతో ప్రశంసనీయమైనది. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామంలో జరిగే నేరాలను నివారించడంతో పాటు, నేరస్తులను గుర్తించడం సులభమవుతుంది.అందువల్ల శాయంపేట మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు కూడా మందారిపేట గ్రామాన్ని స్ఫూర్తిగా తీసుకొని, తమ తమ గ్రామాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని గ్రామ భద్రతను పెంపొందించుకోవాలని శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ అన్నారు

## గిరిజన రైతుల సమస్యలపై ఐటిడిఏ పీఓకు వినతి



**మన ప్రజావాణిపినపాక నియోజకవర్గం ఏప్రిల్ 10 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గిరిజన రైతులు ఎదుర్కొంటున్న పోడుభూముల సమస్యల పరిష్కారం కోసం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి (పీఓ) రాహుల్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. బోటిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన రైతులు పోడుభూముల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించి గిరిజనులకు సాగుభూములపై హక్కులు కల్పించాలని ఆయన కోరారు. భూమి హక్కులు కల్పించడం ద్వారా గిరిజనుల జీవనోపాధి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అలాగే కరకగూడెం మండలంలోని పొట్ట వ్యవసాయ భూములకు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే పీఓను అభ్యర్థించారు. త్రీఫేజ్ విద్యుత్ అందుబాటులోకి వస్తే రైతులకు సాగు సులభతరం అవడంతో పాటు దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. ఈ అంశాలపై ఐటిడిఏ అధికారులు సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

## బట్టు మహేందర్ అండగా ఉంటాం...

- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 22వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బట్టు మహేందర్ కి మంగళవారం రోజున బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఘట్కేసర్ లోని నీలిమ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నాడన్న విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ జాలిగం విష్ణునష్ అట్టి విషయాన్ని స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డిదృష్టికి తీసుకెళ్లడంతో శు క్రవారం రోజు హాస్పటల్ కి వెళ్లి మహేందర్ ఆరోగ్య పరిస్థితిని వాకబు చేసి మహేందర్ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. అలాగే హాస్పటల్ చైర్మన్ తో చరవాణిలో మాట్లాడి మెరుగైన వైద్య అందించాలని వైద్య ఖర్చులు సైతం తానే చూసుకుంటానని చెప్పి బాధితుడి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదు కుంటానని భరోసాను ఇవ్వడం జరిగింది. త్వరగా ఆరోగ్యం మెరుగుపడెలా చూడాలని డాక్టర్లను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విష్ణునష్ , పిసిసి డెలిగేట్ తంగెళ్లపల్లి రవి కుమార్ , నాయకులు షఫీక్ అహ్మద్ , బేండే లాలరాజ్ , ఈరపాక నర్సింహా , సయ్యద్ ముల్తానిష , బిక్షపతి , మనీష్ తదితరులు ఉన్నారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గం నియామకం







**రాయికల్: ఏప్రిల్10(ప్రజావాణి) :** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడిగా అంగరేకుల రంజిత్ యాదవ్,ఉపాధ్యక్షుడిగా భూషణవేణి శశిధర్ యాదవ్,కోశాధికారిగా నల్ల గంగారెడ్డి యాదవ్,కార్యదర్శులుగా అల్లిక మల్లయ్య, గర్రెపల్లి మల్లేష్,సలహాదారులుగా భూషణవేణి శ్రీనివాస్ యాదవ్,నేతుల రాజేందర్ యాదవ్,కొక్కెర రాజేందర్ యాదవ్,మామిడి తిరుపతి,మామిడి గంగాధర్,భూషణవేణి గంగరాజం,పంచతీ రంజిత్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సుందిల్ల గ్రామంలో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం







**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 10:** రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో ప్రమాదవశాత్తు జనగామ చలం ఇల్లు అగ్నికి ఆహుతైంది. గ్రామంలో నివసిస్తున్న చలం కుటుంబానికి చెందిన ఇల్లు అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ప్రాథమిక సమాచారం ప్రకారం,షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. మంటలు వేగంగా వ్యాపించడంతో ఇంటిలోని గృహోపకరణాలు,వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. అదృష్టవశాత్తూ,ప్రాణ నష్టం జరగలేదు. సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,గ్రామకాంగ్రెస్ సీనియర్ నాయకుడు గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్ సాహసం చేసి మంటలు అర్పడం జరిగింది. వారి సాహసం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,గ్రామస్థులు ఘటనాస్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరుని పరిశీలించారు. ఈ ఘటనపై స్పందించిన గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డితో పాటు గ్రామ కార్యదర్శి రమేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్,వినోద్,కారొబారి జనగామ ఓదెలు,బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున కూడా సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో కలకలం రేగగా,విద్యుత్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

- చెన్నారావుపేటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం.
- క్వింటాకు రూ.2400 మద్దతు ధర.
- దళారులను నమ్మి మోసపోవద్దు: రైతులకు ఎమ్మెల్యే పిలుపు.







**చెన్నారావుపేట ఏప్రిల్ 10 (ప్రజావాణి) :** రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని తిమ్మరాయిని పహాడ్ రోడ్డు మార్గంలో, రాడపాక బాబు భూమిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ మార్క్ ఫెడ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దొంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న క్వింటాకు రూ. 2,400 మద్దతు ధర ప్రకటించిందన్నారు. బయట మార్కెట్‌లో దళారులకు అమ్ముకోవడం వల్ల రైతు క్వింటాకు రూ. 600 వరకు నష్టపోతున్నాడని, ఆ నష్టాన్ని నివారించేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. మండలంలో సాగవుతున్న 14 వేల ఎకరాల మొక్కజొన్న పంట ద్వారా సుమారు రూ. 10 కోట్లకు పైగా రైతులకు అదనపు లబ్ధి చేకూరనుంది. ఇది రైతు భరోసా కంటే ఎక్కువని ఆయన పేర్కొన్నారు. ఎకరానికి 26 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేస్తున్నామని, అంతకంటే ఎక్కువ పండిన రైతుల సమస్యను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన, ఆరబోసిన మొక్క జొన్నలను తీసుకురావాలని సూచించారు. శనివారం రైతులకు అందుబాటులోకి 25 వేల బస్తాలు రానున్నట్లు తెలిపారు. అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న తమకు పట్టాలు ఇప్పించాలని, సాదా బైనమా సమస్యలు పరిష్కరించాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ.. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పట్టాలు అందేలా చూస్తానని, సాదా బైనమా సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే మండలంలో మరో రెండు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా సహకార అధికారి (డి.సి.ఓ) నీరజ మాట్లాడుతూ.. రైతుల విజ్ఞప్తి మేరకు కేంద్రాల ఏర్పాటు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కేంద్రాలను మంజూరు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, తహసిల్దార్ అబిద్ అలీ, ఇన్చార్జ్ ఎంపీడీవో ఆయేషా పర్వీన్, ఏవో జెపాల్ రెడ్డి,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రషీద్, ఏ ఎస్ ఐ లక్ష్మణమూర్తి, పోలీస్ సిబ్బంది,సీఈవో చిట్టే రవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల కేంద్రంలోని సర్పంచులు ఉప సర్పంచులు వార్డ్ మెంబర్లు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం కావాలి

- జయముఖి ఫార్మసీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం
- చెన్నారావుపేటలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం










**చెన్నారావుపేట ఏప్రిల్ 10 (ప్రజావాణి)** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని చెన్నారావుపేట సర్పంచ్ కంది శ్వేత రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జయముఖి ఫార్మసీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా శుక్రవారం స్వచ్ఛ భారత్ ప్లాస్టిక్ నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావడం అభినందనీయమని కొనియాడారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం విద్యార్థులు చేపట్టిన చొరవను ఆమె ప్రత్యేకంగా ప్రశంసించారు. కార్యక్రమ అధికారి పిఓ గోపు శ్వేత మాట్లాడుతూ.. నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే పర్యావరణ నష్టాలను వివరించారు. ప్లాస్టిక్‌కు బదులుగా జనపనార, కాగితపు సంచులను వాడాలని ఆమె సూచించారు. పరిశుభ్రత పాటించడం ద్వారా అంటువ్యాధుల బారి నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం. రాకేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకోవాలని మోటివేట్ చేశారు. అనంతరం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. సంతోష్ కుమార్ స్వయంగా వాలంటీర్లతో కలిసి పారిశుధ్య పనుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రైనేజీ కాలువల నిర్వహణ మరియు ప్లాస్టిక్ సేకరణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, బోధన సిబ్బంది స్థానిక గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాలలో కెల్లా గొప్ప మతం మన హిందూ మతం

- తెలంగాణ సాదు పరిషత్ అధ్యక్షులు శంకర స్వామీజీ
- హిందూ బంధువులంతా ఏకం కావాలి
- జాతీయ సాహిత్య పరిషత్ ప్రాంత సంఘటన మంత్రి పి భాస్కర్ యోగి
- గడప లోపల కులం గడప బయట హిందువులం ప్రియ బంధువులం
- శారదా దయానిధి





**షాబాద్,//ఏప్రిల్ 10( ప్రజావాణి )** షాబాద్ మండల్ సర్దార్నగర్ శివాలయ దేవాలయంలో హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వక్తలు పి భాస్కర్ యోగి,జాతీయ సాహిత్య పరిషత్ ప్రాంత సంఘటన మంత్రి శంకర్ స్వామీజీ తెలంగాణ సాదు పరిషత్ అధ్యక్షులు,శారదా దయానిధి ష్టుయిఖితీుఎుఖితీబ సందర్భంగా భాస్కరయోగి,శంకర స్వామీజీలు మాట్లాడుతూ... అన్ని మతాలలో కెల్లా హిందూ మతం గొప్పదని వారు వివరించారు. హిందూ మతానికి ఉన్న చరిత్ర ఏ మతానికి లేదని తెలిపారు. ప్రతి ఒక్క హిందూ బంధువు హిందూ మత మూలాలను తెలుసుకోవాలని అన్నారు. గలీజ్ ఫారిన్ కల్చర్ ను వేడినాడి హిందూ మత గొప్పతనాన్ని కాపాడుకోవాలని అన్నారు. నర నరాల్లో ప్రవహిస్తున్న హిందూమత రక్తాన్ని కలుషితం చేయకూడదని గుర్తు చేశారు. హిందూ మతం గొప్పతనాన్ని తెలియజేయడానికే హిందూ సమ్మేళన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పవిత్రమైన భారతదేశం ప్రపంచంలోనే విశిష్టత కలిగినటువంటి, సనాతన ధర్మం కలిగినటువంటి హిందూ దేశం అని అన్నారు. ఈ దేశానికి పునాది హిందూ ధర్మం హిందూ సంస్కృతి వాటిని పరిరక్షించే వాళ్ళు, వాటిని పాటించే వాళ్ళు హిందువులు అని అన్నారు. ఈ దేశం బాగుపడాలన్న ఈ దేశం దిగజారి పోవాలన్నా దానికి కారకులు హిందువులే కానీ మరొకరు కారు అని అన్నారు. హిందూమతం బలపడి ఉండాలే హిందువులంతా సంఘటిత మవ్వాలి సుసంపన్నమైన బల సంపన్నమైనటువంటి భారతదేశాన్ని నిర్మించుకోవాలని అన్నారు. లవ్ జిహాదీ పేరుతో హిందూ అమ్మాయిలను మతమార్పిడి చేయడానికి ప్రయత్నిస్తున్న ద్రోహులను మట్టి పెట్టాలని అన్నారు. యువతరశీ హిందూ మత గొప్పతనాన్ని మూలాలను చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. హిందూ మతాన్ని కాపాడటంలో వెన్నుముక్కగా పనిచేస్తున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ గురించి కొంత సమాచారాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన హిందూ ఉత్సవ సమితి సభ్యులు, యువత, మహిళలు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని దిగ్విజయవంతం చేశారు.

## మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ఘన సన్మానం



**బెజ్జంకి, ఏప్రిల్ 10(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కల్లేపల్లి రెవెన్యూ శివారులో గల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో 63 ఎకరాల 18 గుంటల భూమి సమస్య పరిష్కారంలో భాగంగా ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ చేసిన కృషిని గుర్తిస్తూ ఆయనను ఘనంగాసన్మానించారు. ఆర్టీఐ ప్రచార కమిటీ ఫౌండర్ మరియు చైర్మన్ రాచూరి మల్లికార్జున్,ఎక్స్ పీ ఏసిఎస్ చైర్మన్, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి ఆధ్వర్యంలోనియోజకవర్గంలోని ప్రజాభవన్‌లో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. గూడెం గ్రామంలో గత ప్రభుత్వం నిరుపేద దళిత కుటుంబాలకు 63 ఎకరాల 18 గుంటల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి 35 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసినప్పటికీ, గత ఎనిమిదేళ్లుగా భూసర్వే మరియు మ్యూటేషన్ ప్రక్రియలు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ సమస్యను రాచూరి మల్లికార్జున్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే జిల్లా కలెక్టర్ నూతన రెవెన్యూ యంత్రాంగంతో సమన్వయం చేసి భూసర్వే, మ్యూటేషన్ ప్రక్రియలను పూర్తి చేయించి లబ్ధిదారులకు పట్టాదారుల హక్కులు కల్పించారు. దీంతో దళిత కుటుంబాలకు న్యాయం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానిస్తూ నిర్వాహకులు, లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా భూములకు విద్యుత్ సదుపాయం, వ్యవసాయ బావుల మంజూరుపై వినతిపత్రం అందజేయగా, వాటిని తప్పకుండా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే మండలంలో పెండింగ్‌లో ఉన్న ఇతర భూ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సముద్రాల లక్ష్మణ్, రెడ్డిగాని రాజు, మామిడి అనిల్, మీసాల అంజయ్య, బోయిని కొమురయ్య, ఎలుక రాజు, మాతంగి లక్ష్మణ్, కన్నం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# మెగా రక్తదాన శిబిరం

- పూలే- అంబేద్కర్ జయంతి సందర్భంగా
- మందమర్రిలో సేవాస్ఫూర్తి
- ప్రాణదానంగా మారిన వేడుక



**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 10:**మహాత్మ జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పట్టణంలోని సి.ఆర్. క్లబ్ లో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఏరియా జీఎం రాధాకృష్ణ ప్రారంభించారు. ఈ రక్తదాన కార్యక్రమంలో 100 మందికి పైగా స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. పలు సంఘాల నాయకులు కూడా తమ రక్తాన్ని దానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ, రక్తదానం ద్వారా పలువురికి ప్రాణదానం చేసే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందించారు. అలాగే మందమర్రి పట్టణంలో ఏప్రిల్ 14 న డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# పౌష్టికాహారంపై అవగాహన

- చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం
- ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో



**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 10:**8వ,పోషణ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా మందమర్రి దొరలబంగ్లా అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం పౌష్టికాహారం, రక్తహీనత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి పాల్గొని, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషకాహారం లోపంతో జరిగే అనర్థాల గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అన్న ప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు,పిల్లలలో పోషకాహారలోపాన్ని నివారించడానికి సమతుల్య పోషకాహార తీసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవాటు చేసుకోవాలని, ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. 15 రోజులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం మందమర్రి సెక్టార్ లోని అన్ని అంగన్వాడి సెంటర్ ల లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లోభాగంగా,గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, 0-6 సంవత్సరాల పిల్లల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడంపై దృష్టి సారించాలని అన్నారు. 8వ, పోషణ్ పఖ్వాడా 2026 ఏప్రిల్ 9 నుండి 23 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ డి.సంధ్య, జి. పద్మావతి, అంగన్వాడి ఆయా జి. సరోజ, గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

# చిట్టీల పేరుతో ఘరానా మోసం

- పేద ప్రజలను మోసం చేసిన మాజీ సర్పంచ్ -- బాధితుల ఆవేదన

**ప్రజావాణి శాయంపేట:**శాయంపేట మండల కేంద్రం లో చిట్టీల పేరుతో పేద ప్రజలను మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికంగా మాజీ సర్పంచ్‌గా పనిచేసిన వలుపదాసు చంద్రమౌళి అనే వ్యక్తి, చిట్టీలు నిర్వహిస్తూ పలువురి నుండి డబ్బులు సేకరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధితుల కథనం ప్రకారం కొంతమందికి ప్రారంభంలో చెల్లింపులు చేసి నమ్మకం కలిగించిన అనంతరం, పెద్ద మొత్తంలో డబ్బులు సేకరించి పరారైనట్లు తెలిపారు. అలాగే, శాయంపేట మండలం కేంద్రంలో పనిచేస్తున్న పరపతి సంఘాలలో సభ్యులుగా ఉన్న పేద కూలి పనిచేసుకుంటూ పొదుపు చేసిన డబ్బులను కూడా ఆయన తీసుకున్నట్లు ఆరోపిస్తున్నారు. ఏళ్ల తరబడి కష్టపడి కూడబెట్టుకున్న సొమ్మును కోల్పోయిన బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు ఇచ్చిన వారికి ప్రస్తుతం జమ నాతూ పడ్డవారు చిట్టి డబ్బులు చెల్లించాలని సం ఘంలో ఉన్న పెద్దమనుషులు వలుపదాసు చంద్రమౌళికీ జమనాతూ పడ్డవారు కట్టాలని సంఘాలు ఒత్తిడి చేస్తున్నారు. ఉన్నత అధికారులు చొరవ తీసుకొని పరిష్కారం చేయగలరు అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# హోం వర్క్ నీటుగా రాయలేదని విద్యార్థిపై దాడి

- విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో ఘటన --
- విచారణకు దిగిన విద్యాశాఖ అధికారులు
- జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం డీఈఓ, ఎంఈఓ






**తంగళ్ళపల్లి ప్రజావాణి ఏప్రిల్ 10** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపెల్లి మండలం జిల్లెల్ల గ్రామంలోని విజ్ఞాన్ విద్యానికేతన్ ప్రైమరీ పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న విద్యార్థిని సోఫియాపై ఉపాధ్యాయురాలు రజిత హోం వర్క్ నీటుగా రాయలేదనే కారణంతో విచక్షణారహితంగా దాడి చేసిన ఘటన కలకలం రేపింది. ఘటనపై స్పందించిన జిల్లా విద్యాధికారి (డీఈఓ), మండల విద్యాధికారి (ఎంఈఓ) పాఠశాలను సందర్శించి యాజమాన్యం, సంబంధిత ఉపాధ్యాయురాలు, విద్యార్థి కుటుంబ సభ్యులను అడిగి వివరాలు సేకరించారు. విచారణ అనంతరం నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేసి, ఆయన ఆదేశాల మేరకు బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. విద్యార్థులపై శారీరక శిక్షలు చట్టవిరుద్ధమని, ఇటువంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఘటనతో గ్రామ ప్రజలు, తల్లిదండ్రుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. పాఠశాలల్లో చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రూ.500 కోసం పంచాయతీ: వ్యక్తిపై కర్ర తో దాడి

**చెన్నారావుపేట ఏప్రిల్ 10 (ప్రజావాణి):**కేవలం ఐదు వందల రూపాయల విషయంలో తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలివానలా మారి ఒకరి తల పగిలిన ఘటన చెన్నారావుపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మండల కేంద్రంలోని అక్కల్చెడ హర్య తండాకు చెందిన మూడు రాజు అనే వ్యక్తికి, అదే గ్రామానికి చెందిన గుగులోతు భాను ప్రసాద్ రూ.500 ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో ఈ నెల 8వ తేదీన రాజు తన డబ్బులు ఇవ్వాలని భాను ప్రసాద్‌కు ఫోన్ చేసి కోరాడు. దీనికి సమాధానంగా భాను ప్రసాద్.. డబ్బులు ఇస్తానని, గ్రామ రచ్చబండ వద్దకు రావాలని రాజును నమ్మబలికాడు. రాజు అక్కడికి చేరుకోగానే, ఇద్దరి మధ్య మాట మాట పెరగడంతో ఆగ్రహానికి లోనైన భాను ప్రసాద్ కర్రతో రాజు తలపై బలంగా కొట్టాడు. ఈ దాడిలో రాజు తలకు తీవ్ర గాయమై రక్తస్రావం అయింది. బాధితుడు మూడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ లక్ష్మణమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బాన్సువాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర



**ప్రజావాణి ఏప్రిల్:10 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలి:ఎం. రాజేష్ చంద్ర ఐపిఎస్...బాధితుల పట్ల మానవీయంగా వ్యవహరించాలని సిబ్బందికి ఆదేశం....కామారెడ్డి జిల్లాఫ్ ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఐపిఎస్ శుక్రవారం నాడు బాన్సువాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి, సిబ్బంది హాజరు, క్రమశిక్షణ మరియు సమయపాలనపై ఆరా తీశారు. సిబ్బందికి ఎస్పీ కీలక సూచనలు:బాధ్యతాయుత సేవలు: విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రజల విశ్వాసం:పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు మరియు ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని త్వరగా పరిష్కరించాలని సూచించారు. అప్పుడే పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. నేరాల నివారణ: జిల్లాలో ఆస్తి సంబంధిత నేరాల నివారణకు ముందస్తు నిఘా అవసరమని, రాత్రి సమయాల్లో నైట్ పెట్రోలింగ్ మరియు గస్తీని మరింత ముమ్మరం చేయాలని ఎస్.హెచ్.ఓ ను ఆదేశించారు. అప్రమత్తత: అనుమానితుల కదలికలపై నిశిత నిఘా ఉంచాలని,శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పి విఠల్ రెడ్డి, ఎస్.హెచ్.ఓ శ్రీధర్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీ కార్మికులకు గత రెండు నెలల బకాయి వేతనాలు చెల్లించాలి

- లేదంటే సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని
- మున్సిపల్ కార్మికులకు ఆదివారం,పండగ అర్జిత సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కోప్పుల శంకర్ తెలిపారు



**జమ్మికుంట ఏప్రిల్ 10 (ప్రజావాణి)**కొత్తగా పాలకవర్గం వచ్చి కోట్లాది రూపాయల నిధులు ఉన్నప్పటికీ అలాగే కార్మికులు చేసే శ్రమతో రాష్ట్రంలోనే అత్యధిక పన్నువసులలో ముందస్తు వరుసలో ఉన్న జమ్మికుంట మున్సిపాలిటీలో కార్మికులకు మాత్రం వేతనాలు చెల్లించకపోవడం బాధాకరమని, సేవలు చేసేది మాత్రం కార్మికులు అవార్డులు మెప్పులు పొందేది మాత్రం పాలకవర్గం, ప్రభుత్వ అధికారులే గాని ఒక నెల వేతనం రాకుంటే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయో వారికి తెలుస్తుంది కానీ అట్టడుగు స్థాయిలో పనిచేస్తున్నటువంటి మున్సిపాలిటీ కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం నిర్లక్ష్యం చేయడం ఇది జమ్మికుంట మున్సిపాలిటీ పాలకవర్గం నిర్లక్ష్యంతప్పితే వేరే కాదని దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యం కూడా తోడైందని ఆరోపించారు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శికొప్పులశంకర్. కార్మికులకు ఇవ్వాల్సిన పండుగ సెలవులు ఆదివారం సెలవులు ఇవ్వకుండా, కొంతమంది జవాన్లు అత్యవసరమైన చావు, పెండ్లిలకు, సంబంధించిన శుభకార్యాలకు చెప్పి లివ్ సెలావులు అడిగినప్పుడు కి ఇవ్వకుండా ఆఫసెంట్ వేస్తూ జీతలు కోతలు పెట్టడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారుప్రమాదంలో గాయపడిన కార్మికులకి మున్సిపాలిటీ నిధులనుండే ఖర్చులు భరించి కోరుకునే అంతవరకు వేతనాలు చెల్లించాలని జీవో ఉన్నప్పటికీ దానిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుంది మున్సిపాలిటీ అని ఆరోపించారుసానిటైజేషన్ హరితహారం లో పనిచేసే కార్మికులందరికీ ప్రతినెల సబ్బులు కొబ్బరినూనె బెల్లం గ్లౌజులు పనిముట్లు తదితర అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనిఆదివారం పండుగ కూడా స్పెషల్ డ్యూటీ ల పేరుతో పనులు చేయించుకుని నెక్స్ట్ డే సెలవులు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందిపెడుతున్నారనిఆరోపించారుమున్సిపల్ కార్మికులకు ఆదివారం,పండగ అర్జిత సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సిఐటి యు నాయకులు కన్నంసదానందం సాగర్ల కుమార్ ఏరా రాజకుమారిగడ్డం శోభన్ బహిరంగ సమ్మయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరిగి మండలం మిట్ట కోడూరు గ్రామం లో 'ఇంటింటికి సిపిఐ..

- ప్రజా సమస్యలను తెలుసుకునేందుకే ఇంటింటికి సిపిఐ
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటేష్




**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా ఏప్రిల్10:**పరిగి మండలం మిట్ట కోడూరు గ్రామంలో ఇంటింటికి సిపిఐ'కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటేష్,ప్రజలను కలిసి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు దాటిందని గుర్తు చేశారు, దేశాన్ని కార్పొరేట్ శక్తుల నుంచి విముక్తి చేసి తమ సమాజ స్థాపనకు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అన్నారు, భవిష్యత్తులో ప్రజా పోరాటాలను మరింత బలోపేతం చేయడానికి భారత కమ్యూనిస్టు పార్టీకి అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు,దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వాలు మారుతున్న నేటి ప్రజల సమస్యలు నిరుద్యోగం, అంటరానితనం,అవమానాలు రోజురోజుకి పెరుగుతూనే ఉన్నాయని అన్నారు,దేశంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఖనిజ సంపదను కుల్లగొట్టి బడా వ్యాపారవేతల చేతిలో కట్టబెట్టెందుకు మాత్రమే పని చేస్తుందన్నారు,దేశంలో పెరుగుతున్న నిత్యవసర ధరలను నియంత్రించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు, రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇల్లు ఇవ్వాలన్నారు, మహిళలకు ఇస్తామన్నా 2500 రూపాయల పెన్షన్ తక్షణమే అమల్లోకి తేవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఒకటవ తేదీ నుంచి ఈ నెల 10వ తేదీ వరకు అన్ని గ్రామాలలో ఇంటింటికి పర్యటించి ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని రాబోయే రోజులలో సమస్యల పైన పోరాటాలు కొనసాగిస్తామని ప్రజల యొక్క గొంతుకగా ప్రభుత్వాలను నిధిస్తామని ప్రజా సమస్యలు పరిష్కారమయే దిశగా ఎర్రజెండా పోరాడుతుందన్నారు,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలన్నారు,రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులతో సతమతమవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం రోమ్ నగరం తగలబడుతుంటే రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించిన చందంగా వ్యవహరిస్తుందన్నారు,రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలను పక్కన పెట్టి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య,నర్సింలు, వెంకటయ్య, సాయిలు,పెంటమ్మ ,బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు.

- సిడిపిఓ శ్యాం సుగుణ కుమారి.



**గుడిపాల ఏప్రిల్ 10: ప్రజావాణి:** గుడిపాల మండల కేంద్రంలోని బొమ్మసముద్రం గ్రామంలో జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు, అలాగే మహిళ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో,బాల్య వివాహాలు, కౌమార గర్భాల నివారణపై కళాజాత ఆధారిత సాంస్కృతిక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాల్యవివాహాలు కౌమార దశలో, గర్భ ధారణ వల్ల కలిగే అనర్థాలపై కళాజాత బృందం చే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి జిల్లా నుండి ఐ.సి.డి.ఎస్ అధికారులు సిడిపిఓ శ్యాం సుగుణకుమారి అంగన్వాడి సూపర్వైజర్ పుష్పావతి, చైల్డ్ హెల్ప్ లైన్ ఉమా, ఉష, హాజరు, కావడం జరిగింది. అనంతరం ఆశ కళాబృందం చే బాల్యవివాహాలు, కౌమార గర్భధారణ, మా దకద్రవ్యాలు, పైన సాంస్కృతిక,అవగాహన పాటతో ప్రజలను చైతన్య పరుస్తూ అవగాహన కలుగజేయడం జరిగింది. అనంతరం బాల్య వివాహాలను ఉద్దేశించి ఐ.సి.డి.ఎస్ సిడిపిఓ శ్యాం సుగుణకుమారి, మాట్లాడుతూ పుస్తకాలు చేత పట్టాల్సిన చిట్టి తల్లులు, బాల్యంలోనే పెళ్లి పీటలు ఎక్కుతున్నారని అన్యం పుణ్యం ఎరుగని ఆ పుత్తడి బొమ్మల మెడలు పుస్తెలతాడు వారి జీవితాలకు భారంగా మారిందని తెలిపారు. తెలియని వయసులో పట్టుమని 18 ఏళ్లు కూడా నిండని ఆ పసిపాపల పై సంసార బాధ్యతలు గుదిబండల మారుతున్నాయని, పేదరికం ఒకవైపు, ఆడపిల్ల భారం తీరుతుందని కన్నో ళ్లే సంసారం అనే సాగరంలోకి నెట్టేస్తున్నారని తెలియజేశారు. అనంతరం బాల్య వివాహాలు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాలు, పేద కుటుంబాల్లో నే జరుగుతున్నాయని, చిన్న వయసులోనే గర్భం దాల్చి అనారోగ్యన బారినపడి జీవితాలు మగ్గిపోతున్నాయని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు తెలుసుకొని జాగ్రత్త పడాలని తెలిపారు. అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ ఉమా, ఉష,మాట్లాడుతూ బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన వెంటనే సమాచారం అందజేయాలని, అలాగే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కీ సమాచారం అందజేయాలని, అలాగే ఎవరైనా బాల్యవివాహాలను ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ప్రోత్సహిస్తే వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష,అలాగే లక్ష రూపాయలు జరినామా కూడా విధించబడుతుందని తెలియజేశారు. గ్రామంలోని ప్రజలు ఆడపిల్లను కాపాడుకోవాలని, చదివించి మంచి భవిష్యత్తును అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కలకట రెడ్డప్ప, అనంత కుమార్, గుర్రప్ప సుబ్రహ్మణ్యం, మునిరాజా, అలాగే అంగన్వాడి సిబ్బందులు, ఆశ వర్కర్లు, ఏ ఎన్ ఎం లు, డ్వాక్రా మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులకు స్కూల్ యూనిఫాం కుట్టడంలో శిక్షణ కార్యక్రమం

- మెప్మా పిడి స్వరూప రాణి





**జమ్మికుంట ఏప్రిల్ 10 (ప్రజావాణి):**జమ్మికుంటరాష్ట్ర ప్రభుత్వం మిషన్ డైరెక్టర్ ఆఫ్ మెప్మా ఆదేశాల మేరకు మహిళా సంఘాల సభ్యులకు స్కూల్ యూనిఫాం కుట్టడంలో నైపుణ్యాభివృద్ధి కల్పించేందుకు జమ్మికుంట మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. స్వరూప రాణి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిడి స్వరూప రాణి మాట్లాడుతూ, మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలు పెంపొందించి ఆర్థిక స్వావలంబన సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారుకోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యం. మహిళలు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పెంచుకోవాలి అని పేర్కొన్నారు మహిళలు ఇప్పటికే ఇంటి వద్ద టైలరింగ్ పనులు చేస్తున్నారని, ఈ శిక్షణ ద్వారా వారికి మరింత సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో 41 మంది మహిళా సంఘ సభ్యులు పాల్గొంటున్నారని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నాలుగు రోజులపాటు శిక్షణ కొనసాగుతుందని వివరించారు శిక్షణ పొందుతున్న సభ్యులకు మధ్యాహ్న భోజనంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకుని భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను విస్తరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ శ్రీవాణి, ఇంచార్జ్ జ్యోతి స్వరూప మంజుల తదితరులు పాల్గొన్నారు.



# ధోనినే నా రోల్ మోడల్'..

## • ముకుల్ చౌదరి కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ అంటేనే అనామక ఆటగాళ్లను రాత్రికి రాత్రే స్టార్లుగా మార్చే వేదిక. 2026 సీజన్‌లో అటువంటి ఒక అద్భుత సంచలనం నమోదైంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో కేకేఆర్ బౌలర్లను ఉతికి ఆరేసిన ముకుల్ చౌదరి ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్ అయ్యాడు. కేవలం 27 బంతుల్లోనే మెరుపు హాఫ్ సెంచరీతో లక్నో సూపర్ జెయింట్స్ కి అద్భుత విజయాన్ని అందించిన ఈ కుర్రాడి వెనుక ఒక స్ఫూర్తిదాయకమైన కథ ఉంది. ముకుల్ చౌదరి రాజస్థాన్‌లోని ఒక సాధారణ సైనిక కుటుంబం నుండి వచ్చాడు. అతని తండ్రి భారత సైన్యంలో జవాన్‌గా దేశ సేవ చేశారు. "పోరాటం నా రక్తంలోనే ఉంది" అని ముకుల్ గర్వంగా చెబుతుంటాడు. చిన్నప్పటి నుండి క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో పెరిగిన ముకుల్, తన తండ్రి నుండి మొండి పట్టుదలను నేర్చుకున్నాడు. మైదానంలో ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా లొంగిపోకుండా పోరాడే గుణం అతనికి తన తండ్రి వల్లే వచ్చిందని మ్యాచ్ అనంతరం ముకుల్ భావోద్వేగంతో వెల్లడించాడు. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో లక్నో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ముకుల్ క్రీజులోకి వచ్చాడు. సునీల్ నరైన్, మిచెల్ స్టార్క్ వంటి ప్రపంచ స్థాయి బౌలర్లను ఎదుర్కోవడం ఏమాత్రం సులభం కాదు. కానీ ముకుల్ ఏమాత్రం బెదరకుండా తన బ్యాట్‌కు పనిచెప్పాడు. మైదానం నలుమూలలా సిక్సర్ల వర్షం కురిపించాడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో అతను ఆడిన తీరు చూస్తుంటే ఒక అనుభవం ఉన్న ఫినిషర్ ఆడుతున్నట్లుగా అనిపించింది. ముకుల్ చౌదరి ఎంఎస్ ధోనీకి వీరాభిమాని. "నేను చిన్నప్పటి నుండి ధోనీ భాయ్‌ని చూస్తూ పెరిగాను. మ్యాచ్‌ను చివరి వరకు తీసుకెళ్లి ఎలా ముగించాలో ఆయనను చూసే నేర్చుకున్నాను. నా బ్యాటింగ్ స్టైల్‌లో కూడా ఆయన ప్రభావం ఉంటుంది" అని ముకుల్ పేర్కొన్నాడు. లక్నో జట్టు డైరెక్టర్ టామ్ మూడీ కూడా ముకుల్ బ్యాటింగ్‌ను మెచ్చుకుంటూ.. అతను జట్టుకు దొరికిన అసలైన ఆణిముత్యం అని కొనియాడారు. ముకుల్ ప్రయాణం అంత సులభంగా సాగలేదు. రాజస్థాన్ దేశవాళీ క్రికెట్‌లో నిలదొక్కుకోవడానికి అతను ఎన్నో ఇబ్బందులు పడ్డాడు. కనీసం బ్యాట్ కొనుక్కోవడానికి కూడా ఇబ్బంది పడిన రోజులు ఉన్నాయని అతను గుర్తు చేసుకున్నాడు. అయితే తన ప్రతిభను గుర్తించిన లక్నో స్కౌట్స్, అతనికి ట్రయల్స్‌లో అవకాశం ఇచ్చారు. అక్కడ తన పవర్‌ఫుల్ హిట్టింగ్‌తో మెప్పించిన ముకుల్, ఇప్పుడు ఐపీఎల్ వేదికపై తన సత్తా చాటుతున్నాడు. ఒక్క ఇన్నింగ్స్‌తో ముకుల్ చౌదరి పేరు ఇప్పుడు సోషల్ మీడియాలో మారుమోగిపోతోంది. రిషభ్ పంత్ నేతృత్వంలోని లక్నో జట్టుకు ఇతను ఒక ప్రధాన అస్త్రంగా మారాడు. తన తండ్రి సరిహద్దులో దేశాన్ని రక్షిస్తే, తాను మైదానంలో పరుగుల వర్షం కురిపించి తండ్రి పేరు నిలబెడుతున్నానని ముకుల్ చెప్పిన మాటలు అభిమానుల హృదయాలను గెలుచుకుంటున్నాయి. మరిన్ని మ్యాచుల్లో ముకుల్ ఇలాగే రాణించి భారత జట్టులోకి రావాలని ఆశిద్దాం.

# ఈజీగా కోల్‌కతా ప్లేఆఫ్స్ చేరే ఛాన్స్..



ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో రెండు బలమైన జట్లు అయిన కేకేఆర్, చెన్నై సూపర్ కింగ్స్ వరుస ఓటములతో సతమతమవుతున్నాయి. కోల్‌కతా ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో మూడింటిలో ఓడిపోగా, ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో కేవలం ఒక పాయింట్‌తో తొమ్మిదో స్థానంలో ఉంది. జట్టు ప్రదర్శన అభిమానులను నిరాశపరుస్తున్నప్పటికీ, రాబోయే మ్యాచ్‌ల్లో పుంజుకుంటే అద్భుతాలు చేసే అవకాశం ఉంది. ఇటీవల లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరిగిన పోరులో కోల్‌కతా విజయం అంచు వరకు వెళ్లి బోల్తా పడింది. గెలిచే స్థితిలో ఉన్న మ్యాచ్‌ను ముకుల్ చౌదరి అద్భుత ప్రదర్శనతో కేకేఆర్ చేతుల నుంచి లాగేసుకున్నాడు. ఈ మూడు వికెట్ల తేడాతో వచ్చిన ఓటమి ఆ జట్టు ప్లేఆఫ్ అవకాశాలను మరింత సంక్లిష్టంగా మార్చింది. ప్రస్తుతం కోల్ కతా జట్టు ఖాతాలో 10 మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నీలో మొత్తం 10 జట్లు పాల్గొంటున్నాయి. ఒక్కో జట్టు 14 మ్యాచ్‌లు ఆడాలి. కోల్ కతా ప్లేఆఫ్స్ బెర్తు దక్కించుకోవాలంటే మిగిలిన 10 మ్యాచ్‌ల్లో కనీసం 8 మ్యాచ్‌లలో ఖచ్చితంగా గెలవాల్సి ఉంటుంది.



# తమ్ముడికి హ్యాండిచ్చిన సారా టెండూల్కర్..



భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయ సారా టెండూల్కర్ లక్నోలో సందడి చేసింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య ఆదివారం జరిగే మ్యాచ్ కోసం ఆమె లక్నోకు వచ్చినట్లు తెలుస్తోంది. లక్నో ఎయిర్‌పోర్ట్‌లో సారా టెండూల్కర్‌ను చూసిన మీడియా ప్రతినిధులు.. ఎవరికి సపోర్ట్ చేస్తారంటూ ఆమెను ప్రశ్నించారు. గుజరాత్ టైటాన్స్ జట్టుకా..? లేక తన తమ్ముడు అర్జున్ టెండూల్కర్ ప్రాతినిధ్యం వహిస్తున్న లక్నో సూపర్ జెయింట్స్ టీమ్‌కు మద్దతు తెలుపుతారా?

# ఆర్సీబీకి కొత్త రోల్ మోడల్ సత్తా వైభవ్ సూర్యవంశీ!

వైభవ్ సూర్యవంశీ.. భారత క్రికెట్ ఆకాశంలో ధ్రువతారలా మెరుస్తున్న 15 ఏళ్ల వండర్ కిడ్. ఒక్క ఏడాదిలోనే ప్రపంచ క్రికెట్ చూపు తనవైపు తిప్పుకున్న ఈ కుర్రాడు ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఉన్నాడు. అయితే భవిష్యత్తులో వైభవ్ ఏ జట్టుకు ఆడనున్నాడు? రాజస్థాన్‌లోనే కొనసాగుతాడా లేక మరేదైనా పెద్ద టీమ్ అతడిని ఎగరేసుకుపోతుందా? అన్న చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. ముఖ్యంగా వైభవ్ తర్వాతి మకాం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కావచ్చని వినిపిస్తున్న వార్తలు ఫ్యాన్స్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. బీహార్ రాజధాని పాట్నాలో జెనెక్స్ అకాడమీ నడుపుతున్న మనీష్ ఓజా దగ్గరే వైభవ్ క్రికెట్ ఓనమాలు నేర్చుకున్నాడు. వైభవ్ టాలెంట్ గురించి మనీష్‌కు తెలిసినంతగా ఎవరికీ తెలియదు. తాజాగా టీవీ9కి ఇచ్చిన ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలో మనీష్ ఓజా ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తులో విరాట్ కోహ్లీ ఐపీఎల్ నుంచి తప్పుకుంటే, ఆర్సీబీకి ఒక కొత్త రోల్ మోడల్ కావాలని, ఆ స్థానాన్ని భర్తీ చేసే సత్తా వైభవ్ సూర్యవంశీకి మాత్రమే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బ్రాండ్ వాల్యూ పరంగా కోహ్లీ ఇమేజ్‌ను కొనసాగించే సత్తా వైభవ్‌కు ఉందని ఆయన చెప్పుకొచ్చారు. 2028 సీజన్ కంటే ముందు జరిగే మెగా వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వైభవ్ కోసం సర్వశక్తులు ఒడ్డుతుందని కోచ్ మనీష్ ఓజా జోస్యం చెప్పారు. "ప్రతి టీమ్‌కు ఒక బ్రాండ్ అంబాసిడర్ కావాలి. రాజస్థాన్ రాయల్స్‌లో వైభవ్, యశస్వి బ్యాటింగ్ చేసినంత సేపు టీవీ చూసి తర్వాత ఆపేసే వారు చాలా మంది ఉన్నారు. చెన్నైలో ధోనీ తర్వాత టీమ్‌ను ఎవరు చూస్తారు? అందుకే ఆర్సీబీ తన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వైభవ్‌ను కొనుగోలు చేసేందుకు ఎంతకైనా తెగిస్తుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. కోచ్ మాటలు వినడానికి ఆసక్తికరంగా ఉన్నా.. క్షేత్రస్థాయిలో ఇది అంత సులభం కాదు. ఏ జట్టు అయినా తమ వద్ద ఉన్న అత్యుత్తమ ఆటగాళ్లను వదులుకోవడానికి ఇష్టపడదు. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్ వైభవ్ సూర్యవంశీ లాంటి అరుదైన ప్రతిభను వెలికితీసి అతనికి గుర్తింపు తెచ్చింది. మెగా వేలం నిబంధనల ప్రకారం ప్రతి టీమ్ 4 నుంచి 6 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుంది. రాజస్థాన్ ఖచ్చితంగా వైభవ్‌ను రిటైన్ చేసుకునేందుకే మొగ్గు చూపుతుంది. వైభవ్ కూడా ఒకవేళ తనకు తానుగా రిలీజ్ చేయమని కోరితే తప్ప, అతను జట్టును వీడే అవకాశం లేదు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ వయస్సు కేవలం 15 ఏళ్లే. అంటే అతని ముందు సుదీర్ఘమైన కెరీర్ ఉంది. 2027 చివరిలో జరిగే మెగా వేలం నాటికి వైభవ్ మరింత రాటుదేలే అవకాశం ఉంది. అప్పుడు అతని ధర రూ.10 నుంచి 12 కోట్ల పైమాటే ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరి ఆర్సీబీ ఆశలు నెరవేరుతాయా? లేదా రాజస్థాన్ తన స్టార్ ప్లేయర్‌ను భద్రంగా కాపాడుకుంటుందా? అనేది వేచి చూడాలి.



# అరుంధతి చౌదరికి స్వర్ణం


భారత క్రీడారంగంలో మరో ధ్రువతార మెరిసింది. అడ్డంకులు ఎన్ని ఎదురైనా, సంకల్పం బలంగా ఉంటే విజయం వరిస్తుందని రాజస్థాన్‌కు చెందిన బాక్సర్ అరుంధతి చౌదరి నిరూపించారు. మంగోలియాలోని ఉలాన్‌బాటర్ వేదికగా జరిగిన ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుని దేశ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటారు. ముఖ్యంగా మూడేళ్ల పాటు గాయంతో పోరాడి, రింగుకు దూరమైన తర్వాత ఆమె సాధించిన ఈ విజయం క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తినిస్తోందనే చెప్పాలి. అరుంధతి గెలుపుతో ఆమె స్వగ్రామమైన కోటలో పండుగ వాతావరణం నెలకొంది. మంగోలియాలో జరుగుతున్న ఆసియా బాక్సింగ్ ఎలైట్ ఛాంపియన్‌షిప్‌లో అరుంధతి చౌదరి అద్భుతమైన ఫామ్‌ను కనబరిచారు. గురువారం 70 కేజీల ఫైనల్ మ్యాచ్‌లో ఆమె ప్రత్యర్థి బక్త్? సెడిష్? (కజకిస్థాన్?)పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి 4-1 స్కోరుతో ఘనవిజయం సాధించారు. కజకిస్థాన్ వంటి బలమైన దేశాల నుంచి వచ్చిన బాక్సర్లను ఓడించి పసిడి పతకాన్ని ముద్దాడటం సామాన్యమైన విషయం కాదు. నిఖత్ జరీన్, లవ్లీనా బోర్గోహైన్ వంటి వరల్డ్ ఛాంపియన్లతో కూడిన భారత జట్టులో అరుంధతి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అరుంధతి ప్రయాణం పూల బాట ఏమీ కాదు. మణికట్టుకు తీవ్రమైన గాయం కావడంతో ఆమె దాదాపు మూడేళ్ల పాటు బాక్సింగ్ రింగుకు దూరమయ్యారు. ఈ క్రమంలో ముంబయిలో ఆమెకు



రెండు సార్లు శస్త్రచికిత్సలు జరిగాయి. వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ మానసిక ధైర్యాన్ని కోల్పోకుండా ఆమె చేసిన పోరాటాన్ని ఆమె తండ్రి సురేష్ చౌదరి వనవాసంతో పోల్చారు. గాయం నుంచి కోలుకున్న కేవలం ఆరు నుంచి ఎనిమిది నెలల కాలంలోనే ఆమె మళ్లీ ఫామ్?లోకి రావడం విశేషం. పట్టుదలే ఆమెను మళ్లీ ఛాంపియన్‌గా మార్చింది. అరుంధతి స్వర్ణం గెలిచిన వార్త తెలియగానే కోటలోని ఆమె నివాసం వద్ద కోలాహలం మొదలైంది. ఈ విజయం గురించి ఆమె తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎంతో భావోద్వేగానికి గురయ్యారు. "నా కూతురు రాజస్థాన్‌కు మాత్రమే కాదు, దేశం మొత్తానికి గర్వకారణంగా నిలిచింది" అని తండ్రి సురేష్ చౌదరి ఆనందం వ్యక్తం చేశారు. ఆసియా స్థాయిలో ఇంతటి పోటీని ఎదుర్కొని గెలవడం గర్వంగా ఉందన్నారు. ఆమె తల్లి సునీతా చౌదరి మాట్లాడుతూ నేటి కాలంలో కుమారుల కంటే కుమార్తెలే దేశానికి ఎక్కువ కీర్తిని తీసుకువస్తున్నారని గర్వంగా చెప్పారు.



## తెలుగులో క్రేజీ బ్యూటీ..




సినిమాల్లో ఎంతో మంది హీరోయిన్స్ తక్కువ సినిమాలతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. మంచి సినిమా పడితే స్టార్స్ గా మారిపోవాలని హీరోయిన్స్ ప్రయత్నిస్తున్నారు. దాంతో మంచి ఛాన్స్ దొరికితే తమ టాలెంట్ మొత్తం చూపించడానికి, అలాగే ఎలాంటి సాహసమైన చేయడానికి హీరోయిన్స్ రెడీ అవుతున్నారు.వరుసగా సినిమాలు చేసి ఆ తర్వాత అవకాశాలు లేక సోషల్ మీడియాతోనే గడిపేస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. వారిలో ఈ అమ్మడు ఒకరు. ఈ చిన్నది చేసింది 12 సినిమాలు కానీ హిట్స్ మాత్రం ఒకటి రెండు మాత్రమే.. హిందీలోనూ ట్రై చేసింది కానీ .. అక్కడా లాభం లేకుండా పోయింది.వరుసగా సినిమాలు చేసి ఆ తర్వాత అవకాశాలు లేక సోషల్ మీడియాతోనే గడిపేస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. వారిలో ఈ అమ్మడు ఒకరు. ఈ చిన్నది చేసింది 12 సినిమాలు కానీ హిట్స్ మాత్రం ఒకటి రెండు మాత్రమే.. హిందీలోనూ ట్రై చేసింది కానీ .. అక్కడా లాభం లేకుండా పోయింది.అవకాశాలు లేక తన గ్లామర్ తో దర్శక నిర్మాతలను ఆకర్షిస్తున్న ఈ అమ్మడు ఎవరో కాదు.. తెలుగులో చేసిన మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. తన అందం, అభినయంతో కట్టిపడేసింది. కానీ ఆతర్వాత అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. వరుసగా సినిమాలు చేసినప్పటికీ అంతగా హిట్స్ అందుకోలేదు.అవకాశాలు లేక తన గ్లామర్ తో దర్శక నిర్మాతలను ఆకర్షిస్తున్న ఈ అమ్మడు ఎవరో కాదు.. తెలుగులో చేసిన మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. తన అందం, అభినయంతో కట్టిపడేసింది. కానీ ఆతర్వాత అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. వరుసగా సినిమాలు చేసినప్పటికీ అంతగా హిట్స్ అందుకోలేదు.ఆమె ఎవరో కాదు బోల్డ్ బ్యూటీ సీరత్ కపూర్. శర్వానంద్ హీరోగా నటించిన రన్ రాజా రన్ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది.ఆతర్వాత ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో మెప్పించింది. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది.ఆమె ఎవరో కాదు బోల్డ్ బ్యూటీ సీరత్ కపూర్. శర్వానంద్ హీరోగా నటించిన రన్ రాజా రన్ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది.ఆతర్వాత ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో మెప్పించింది. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది.ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది కానీ అంతగా గుర్తింపు రాలేదు. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. బాలీవుడ్ ఇండస్ట్రీలో కొరియోగ్రాఫర్ గా చేసిన సీరత్ కపూర్.. ఆ తర్వాత నటనపై ఆసక్తితో హీరోయిన్ గా అడుగుపెట్టింది.ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది కానీ అంతగా గుర్తింపు రాలేదు. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. బాలీవుడ్ ఇండస్ట్రీలో కొరియోగ్రాఫర్ గా చేసిన సీరత్ కపూర్.. ఆ తర్వాత నటనపై ఆసక్తితో హీరోయిన్ గా అడుగుపెట్టింది.

## రామ్ గోపాల్ వర్మకు ఏమైంది. షాకింగ్ లుక్‌లో సంచలన దర్శకుడు




సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన సినిమాలతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. ఆర్జీవీ తన సినిమాలతో యూత్ ను తెగ ఆకట్టుకున్నాడు. ఆర్జీవీ సినిమాలు వస్తున్నాయంటే చాలు ఫ్యాన్స్ పూనకాలతో ఊగిపోతారు. ఒకప్పుడు ఆర్జీవీ సినిమాలకు ఇండస్ట్రీని ఊపేశాయి. కానీ ఇప్పుడు ఆయన ట్రాక్ మార్చి సినిమాలు చేస్తున్నారు. రామ్ గోపాల్ వర్మ బయోపిక్ కథలను తెరకెక్కించి ప్రేక్షకులను మెప్పించారు. అలాగే కొన్ని బోల్డ్ సినిమాలను కూడా తెరకెక్కించిఆకట్టుకుంటున్నారు. శివ సినిమాతో ఇండస్ట్రీని షేక్ చేసిన ఆర్జీవీ.. మళ్లీ అలాంటి సినిమా చేసి మెప్పించాలని ఆర్జీవీ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. తాజాగా ఆర్జీవీ 63వ పడిలోకి అడుగుపెట్టారు.జోడీ సెట్.. పెద్ది సినిమాలో చరణ్‌తో స్పెషల్ సాంగ్ చేసేది ఈ అమ్మడేనటఏప్రిల్ 7న ఆర్జీవీ 63వ పుట్టిన రోజు జరుపుకున్నారు. ఇదిలా ఉంటే ఆర్జీవీ తాజా లుక్ అభిమానులకు షాక్ ఇస్తుంది. అప్పుడు ఫుల్ ఎనర్జీతో , స్టైలిష్ లుక్ లో కనిపించే ఆర్జీవీ.. తాజాగా షాకింగ్ లుక్ లో కనిపించారు. ఫిట్ గా ఉండే రామ్ గోపాల్ వర్మ.. బక్క చిక్కిపోయి కనిపించారు. దాంతో అభిమానుల్లో ఆందోళన మొదలైంది. ఆర్జీవీ ఏదైనా డైట్ ఫాలో అవుతున్నారా.? లేక ఏదైనా హెల్త్ ఇష్యూస్ ఉన్నాయా.? అని అభిమానులు చర్చించుకుంటున్నారు.రామ్ గోపాల్ వర్మ లేటెస్ట్ లుక్ కు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా ఏప్రిల్ 7న ఆర్జీవీ పుట్టిన రోజున పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ఆయనకు బర్త్ డే విషెస్ తెలిపారు. మరో వైపు ఆర్జీవీ కూడా తన పుట్టిన రోజు సందర్భంగా ఎక్స్ లో ఒక ఇంట్రెస్టింగ్ పోస్ట్ షేర్ చేశారు. ఈ రోజు నేను నా చావుకు మరో ఏడాది దగ్గరయ్యానంటూ పోస్ట్ చేశారు. అందువల్ల మీకు సంతోషం కలిగించే మరే ఇతర కారణాల కోసమైతే తప్ప.. ఈ రోజును వేడుకలా జరుపుకోవద్దు! ధన్యవాదాలు.. అంటూ రామ్ గోపాల్ వర్మ రాసుకొచ్చారు.

## వదినపై రూ.2 కోట్ల పరువు నష్టం దావా వేసిన హన్సిక.



సినీ నటి హన్సిక మోత్వానీ కుటుంబంలో తలెత్తిన అంతర్గత విభేదాలు ఇప్పుడు మరోసారి కోర్టు మెట్లెక్కాయి. తనపై, తన కుటుంబ సభ్యులపై అసత్య ఆరోపణలు చేస్తూ, తమ ప్రతిష్టను భంగపరుస్తున్నారనే కారణంతో హన్సిక తన వదిన నాన్సీ జేమ్స్‌పై రూ.2 కోట్ల పరువు నష్టం దావా వేశారు. ఈ వ్యవహారం ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది.హన్సిక సోదరుడు ప్రశాంత్ మోత్వానీ భార్య నాన్సీ జేమ్స్ గత కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా హన్సిక కుటుంబంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. తన అత్తగారి ఇంట్లో గృహహింసకు గురయ్యానని, మానసిక వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె పలుమార్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలు నెట్టింట వైరల్ కావడంతో హన్సిక ఇమేజ్‌పై ప్రభావం పడింది.హన్సిక సోదరుడు ప్రశాంత్ మోత్వానీ భార్య నాన్సీ జేమ్స్ గత కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా హన్సిక కుటుంబంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. తన అత్తగారి ఇంట్లో గృహహింసకు గురయ్యానని, మానసిక వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె పలుమార్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలు నెట్టింట వైరల్ కావడంతో హన్సిక ఇమేజ్‌పై ప్రభావం పడింది.ఈ ఆరోపణలను హన్సిక వర్గం తీవ్రంగా ఖండించింది. కేవలం డబ్బు వసూలు చేయాలనే దురుద్దేశంతోనే నాన్సీ ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని హన్సిక కోర్టును ఆశ్రయించారు. తమ సెలబ్రిటీ హోదాను అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు.ఈ ఆరోపణలను హన్సిక వర్గం తీవ్రంగా ఖండించింది. కేవలం డబ్బు వసూలు చేయాలనే దురుద్దేశంతోనే నాన్సీ ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని హన్సిక కోర్టును ఆశ్రయించారు. తమ సెలబ్రిటీ హోదాను అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. సోషల్ మీడియాలో నాన్సీ పోస్ట్ చేసిన వీడియోలు తన తల్లిని, కుటుంబాన్ని మానసిక వేదనకు గురిచేశాయని ఆమె పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం నాన్సీ జేమ్స్‌కు కీలక ఆదేశాలు జారీ చేసింది. హన్సిక కుటుంబంపై ఎలాంటి అవమానకర వ్యాఖ్యలు చేయవద్దని హెచ్చరించింది. సోషల్ మీడియాలో నాన్సీ పోస్ట్ చేసిన వీడియోలు త సోషల్ మీడియాలో నాన్సీ పోస్ట్ చేసిన వీడియోలు తన తల్లిని, కుటుంబాన్ని మానసిక వేదనకు గురిచేశాయని ఆమె పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం నాన్సీ జేమ్స్‌కు కీలక ఆదేశాలు జారీ చేసింది. హన్సిక కుటుంబంపై ఎలాంటి అవమానకర వ్యాఖ్యలు చేయవద్దని హెచ్చరించింది.అంతేకాకుండా, ఇప్పటికే సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసిన వివాదాస్పద వీడియోలను, పోస్ట్‌లను తక్షణమే తొలగించాలని స్పష్టం చేసింది. హన్సిక సోదరుడు ప్రశాంత్ కూడా ఈ విషయంలో తన చెల్లెలికి మద్దతుగా నిలుస్తూ, తన భార్య చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు.ˇన తల్లిని, కుటుంబాన్ని మానసిక వేదనకు గురిచేశాయని ఆమె పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం నాన్సీ జేమ్స్‌కు కీలక ఆదేశాలు జారీ చేసింది. హన్సిక కుటుంబంపై ఎలాంటి అవమానకర వ్యాఖ్యలు చేయవద్దని హెచ్చరించింది.అంతేకాకుండా, ఇప్పటికే సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసిన వివాదాస్పద వీడియోలను, పోస్ట్‌లను తక్షణమే తొలగించాలని స్పష్టం చేసింది. హన్సిక సోదరుడు ప్రశాంత్ కూడా ఈ విషయంలో తన చెల్లెలికి మద్దతుగా నిలుస్తూ, తన భార్య చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు. ప్రస్తుతం ఈ న్యాయపోరాటం కొనసాగుతోంది. కోర్టు తుది తీర్పు ఏమిటి? నాన్సీ జేమ్స్ దీనిపై ఎలా స్పందిస్తారు? అనేది వేచి చూడాలి. అంతేకాకుండా, ఇప్పటికే సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసిన వివాదాస్పద వీడియోలను, పోస్ట్‌లను తక్షణమే తొలగించాలని స్పష్టం చేసింది. హన్సిక సోదరుడు ప్రశాంత్ కూడా ఈ విషయంలో తన చెల్లెలికి మద్దతుగా నిలుస్తూ, తన భార్య చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు. ప్రస్తుతం ఈ న్యాయపోరాటం కొనసాగుతోంది. కోర్టు తుది తీర్పు ఏమిటి? నాన్సీ జేమ్స్ దీనిపై ఎలా స్పందిస్తారు? అనేది వేచి చూడాలి.

## డెకాయిట్ సినిమా రివ్యూ



అణగారిన వర్గానికి చెందిన యువకుడు హరి దాస్ అలియాస్ రోమియో (అడివి శేష్).. అగ్ర వర్ణానికి చెందిన సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్) గాఢంగా ప్రేమించుకుంటారు. ఒకరికొకరు ప్రాణంగా బతుకుతున్న క్రమంలో, అనుకోని పరిస్థితుల్లో ఓ హత్య కేసులో హరి జైలు పాలవుతాడు. ఆశ్చర్యకరంగా హరినే ఆ నేరం చేశాడని నమ్మించి అతనికి శిక్ష పడేలా చేస్తుంది సరస్వతి. ప్రాణంగా ప్రేమించిన అతన్ని ఆమె ఎందుకు జైలుకు పంపింది..? తనను మోసం చేసిన సరస్వతిపై హరి ఎలా పగ తీర్చుకున్నాడు..? అసలు సరస్వతి గతం ఏంటి..? చివరికి వీళ్ళ జీవితాలు ఎలాంటి మలుపు తిరిగాయి..? అన్నదే ఈ చిత్ర కథ..కథనం:అడివి శేష్ సినిమా అంటే రొటీన్ గా ఉండదనే నమ్మకం ఉంది. డెకాయిట్ విషయంలో ఇదే జరిగింది. శేష్ గత సినిమాలతో పోలిస్తే ఇది వీక్ సినిమా కానీ నిరాశ పరచదు. కథ పరంగా రొటీన్ ఇది.. కానీ స్క్రీన్ ప్లే కాస్త కొత్తగా ఉంది. ముఖ్యంగా మొదటి అరగంట చాలా నచ్చింది. ఎమోషన్స్ తో కూడిన ఒక బలమైన పాయింట్ ను దర్శకుడు షానియల్ డియో ఎంచుకున్నాడు. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్, హీరోయిన్ కోణంలో వచ్చే సన్నివేశాలను తెరపై బాగా ప్రెజెంట్ చేశాడు. అయితే కథనంలో వచ్చే ట్విస్టులు ఆశించిన స్థాయిలో థ్రిల్ చేయవు.ఆర్ట్ ఫిల్మ్ తరహాలో సాగడం వల్ల రెగ్యులర్ మాస్ ప్రేక్షకులకు ఈ సినిమా ఏ మేరకు కనెక్ట్ అవుతుందనేది చూడాలి.శేష్ గత సినిమాల్లో మేజర్ ప్లస్ స్క్రీన్ ప్లే.. కానీ డెకాయిట్ లో ఆ పేస్ మిస్ అయింది. క్లైమాక్స్ ఏదో ట్రై చేశారు కానీ పాతికేళ్ల నాటి శ్రీకాంత్ సినిమా గుర్తుకొస్తుంది. అడివి శేష్ ఫస్ట్ టైమ్ కమర్షియల్ హీరోగా ట్రై చేశాడు.. కానీ వీటికంటే డిఫరెంట్ సినిమాలే ఈయనకు బాగా సూట్ అవుతాయి. సెకండ్ హాఫ్ లో గ్రాఫ్ కాస్త పడిపోయినప్పటికీ, అక్కడక్కడా కొన్ని సన్నివేశాలు స్లో అయినా.. క్లైమాక్స్ లోని ఎమోషనల్ సీన్స్ తో కథనాన్ని ముగించిన తీరు మెప్పిస్తుంది. లాజిక్స్ పక్కనపెడితే మేకింగ్ అండ్ టేకింగ్ పరంగా దర్శకుడు సక్సెస్ అయ్యాడు. కాకపోతే ప్రకాష్ రాజ్, అనురాగ్ కశ్యప్ లాంటి స్టార్ కాస్ట్ ఉన్నా కూడా పెద్దగా వాడుకోలేదు.నటీనటులు:అడివి శేష్ తన మార్క్ నటనతో ఈ సినిమాను భుజాన వేసుకున్నాడు. రెండు విభిన్నమైన గెటప్స్ లో అదరగొట్టాడు. యాక్షన్ సీన్స్, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ తో తన పాత్రకు ప్రాణం పోశాడు. మృణాల్ ఠాకూర్ హోమ్లీ లుక్ లో అందంగా కనిపించడమే కాకుండా, తన నటనతో ఎమోషన్స్ ను అద్భుతంగా పలికించింది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ తెరపై చాలా నేచురల్ గా పండింది. బాలీవుడ్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్ నటన చాలా రియలిస్టిక్ గా ఉండి సర్ ప్రైజ్ చేస్తుంది. విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ తన అనుభవాన్ని రంగరించిమెప్పించగా, సునీల్ తదితరులు తమ పాత్రల పరిధి మేర నటించి ఆకట్టుకున్నారు.టెక్నికల్ టీం:భీమ్స్ సిసిరోలియో సంగీతం సినిమాకు మరో ప్లస్ పాయింట్. ముఖ్యంగా క్లైమాక్స్ ఎమోషనల్ సీన్స్ లో ఆయన ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమా స్థాయిని పెంచింది. సాంకేతికంగా సినిమా చాలా రిచ్ గా ఉంది. దనుష్ భాస్కర్ అందించిన సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన బలం. ప్రతి ఫ్రేమ్ చాలా కలర్ ఫుల్ గా, కథలోని మూడ్ కి తగ్గట్టుగా సాగింది. కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటింగ్ పర్వాలేదు. సుప్రియ యార్లగడ్డ, సునీల్ నారంగ్ ల నిర్మాణ విలువలలో ఎక్కడా రాజీ పడలేదు, ప్రొడక్షన్ వాల్యూస్ చాలా బాగున్నాయి.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com